ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 28, జులై 2023 16 పేజీలు


# పొంచి ఉన్న ముప్పు





స్తంభించిన రహదారులు

ఉప్పొంగుతున్న వాగులు, ఉప నదులు

భయం గుప్పిట్లో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు

పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న 1,211 కుటుంబాలు

క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ


గోదావరి ఉధృతి తగ్గే వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశం

**భద్రాచలం వద్ద గోదావరి గురువారం ఉదయం 9 గంటలకు 50.50 అడుగులకు చేరుకుని ఉధృతంగా ప్రవహించింది. అయితే వరద ఉధృతి 10 గంటల నుండి క్రమక్రమంగా నెమ్మదిస్తూ రాత్రి 11 గంటలకు 46.40 అడుగులకు తగ్గి శాంతించినట్లు కనపడుతున్నది. కానీ గోదావరి ఎగువ భాగాన ఉన్న ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరు ఉపనదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మేడిగడ్డ వద్ద లక్ష్మీబ్యారేజీ నుండి 85 గేట్లు తెరిచి 8,21,280 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ భాగానికి విడుదలైంది. అదేవిధంగా సరస్వతి బ్యారేజీ కూడా ఉప్పొగడంతో 30 గేట్లు తెరిచి 72,780 క్యూసెక్కుల వరద నీరు గోదావరిలోకి ప్రవహిస్తుంది.**

భద్రాచలం, ప్రభాతవార్త

భద్రాచలం డివిజన్‌లోని చర్ల వద్ద తాలిపేరు 25 గేట్లను ఎత్తి 37,712 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ భాగానికి విడుదల చేశారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాలోని మేడిగడ్డ ప్రాజెక్టు 14 గేట్లు ఎత్తి సుమారు 8లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే గోదావరిలో 12 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని, దీనికి మరో 8లక్షల క్యూసెక్కుల నీరు తోడైతే ఈ రోజు రాత్రికి మూడవ ప్రమాద హెచ్చరిక

2 లో..





వరద ఉధృతి దృశ్య మాలిక

మధ్యపేజీలో...



# ముంచిన.. మున్నేరు

## ఖమ్మానికీ తప్పని వరద కష్టాలు

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం నగరానికీ కష్టం వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్నేరు నగరాన్ని ముంచేసింది. గత చరిత్రను తిరగరాస్తూ గురువారం రాత్రి సమయానికి 30.10 అడుగులకు చేరడంతో లోతుట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. బయ్యారం చెరువు, ఆకేరు నదుల నుండి భారీగా వరద మున్నేరులో చేరడంతో రానున్న 24గంటల్లో మున్నేరు ఉధృతి మరింత పెరిగే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తుంది. అదే జరిగితే ఖమ్మం నగరానికి ఇతర ప్రాంతాలకు పూర్తిగా సంబంధాలు తెగిపోనున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి పువ్వాడ

2లో..

రికార్డు స్థాయిలో పొంగి పొర్లుతున్న మున్నేరు వాగు

30.10 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ

ప్రకాశ్‌నగర్, కల్వొడ్డు బ్రిడ్జిల మూసివేత

జల వలయంలో లోతట్టు ప్రాంతాలు

ఖమ్మంలో పునరావాస కేంద్రాల ఏర్పాటు

50 ఏళ్ల చరిత్రను తిరగరాసిన వరద ప్రవాహం

రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

సహాయ చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి అజయ్‌కుమార్

### మున్నేరులో ఇద్దరు గల్లంతు



ఒకరిని కాపాడిన స్థానికులు ఖమ్మం నాయుడు పేట వద్ద



అధైర్య పడకండి మేమున్నాం

# పొంచి ఉన్న ముప్పు

**(మొదటి పేజీ తరువాయి..)**

(53అడుగులు) దాటి 56 అడుగుల వరకు గోదావరి వరద చేరే అవకాశం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా అన్నారు. గోదావరి మరొకసారి ఉధృతంగా ప్రవహించి మహాముప్పు వాటిల్లే అవకాశం ఉన్నదని అదికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటికి గోదావరి ఉధృతి 60 అడుగుల కొరకు వచ్చే అంచనాలను దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిరావాల్సి ఒదిగా బూర్గంపహాడ్, దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాల్లోని అధికారులను అప్రమత్తం చేస్తూ క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పర్యటించి ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా గురువారం మధ్యాహ్నం నుండి వర్షాలు ఆగడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు కొంత ఊపిరిపీల్చుకున్నారు. అయితే గత 48 గంటల నుండి కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, వాగులు, లో లెవెల్ బ్రిడ్జిలు అనేకచోట్ల ఇప్పటికి నీటి ప్రవాహంలోనే కొనసాగుతున్నాయి. భద్రాచలం, పాల్వంచ జాతీయ రహదారిలో బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టీనగర్ వద్ద ఉన్న కిన్నెరసాని ఉధృతంగా ప్రవహించడంతో ముందస్తు చర్యల్లో భాగంగా బ్రిడ్జిపై గత 48 గంటల నుండి రాకపోకలను నిలిపివేశారు. దీంతో ఈ జాతీయ రహదారులపై కిలోమీటర్‌ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా భద్రాచలం - చర్ల, భద్రాచలం - కూనవరం జాతీయ రహదారులపై వరద నీరు ప్రవహించడంతో ఈ మండలాలకు సంబంధాలు తెగిపోయాయి. ప్రజారవాణా స్థంభించిపోయి ప్రజలు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం సంబవించిన గోదావరి ఉగ్రరూపాన్ని దృష్టిలో పెట్టుకుని భద్రాచలం డివిజన్‌లో గోదావరి పరివాహక ప్రాంతమైన 7 మండలాల ప్రజలు ఎప్పుడు ఏ విధంగా గోదావరి మహాముప్పు వాటిల్లుతుందో అని భయంగుప్పిట్లో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. దీనికి తోడు జిల్లా కలెక్టర్ లోతట్టు ప్రాంత ప్రజలందరూ పునరావాస కేంద్రాల్లోకి తరలిరావాలని, అత్యవసరమైతే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని హెచ్చరించడంతో ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితుల్లో ఏజెన్సీ ప్రాంత ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ భద్రాచలంలోని గోదావరి వరద ప్రభావాన్ని పరిశీలించిన అనంతరం ఐటీసీ పీఎస్‌పీడీ అతిధి గృహం నందు జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, లోతట్టు ప్రాంత ప్రజలందరిని అప్రమత్తం చేసి పునరవాస కేంద్రాలకు తరలించాలని ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోమని ఆదేశించారు.

**-పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న 1,211 కుటుంబాలు**

ఒక పక్క భారీ వర్షాలతోను, మరో పక్క గోదావరి ఉధృతితోను అతలాకుతలంగా మారిన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అదికారులను ఆదేశించడంతో గురువారం సాయంత్రం 4 గంటలకు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, మణుగూరు, పినపాక, గుండాల, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని 18 గ్రామాలు, 42 ఆవాసాలకు చెందిన 1,211 కుటుంబాలకు చెందిన 3,296 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వరద పూర్తిగా తగ్గి సాధారణ పరిస్థితికి వచ్చే వరకు ముంపు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాల్లోనే ఉండే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ఆహారం, మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అత్యవసర వైద్యసేవలు అందించడానికి వైద్యశిభిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పంచాయతీ అదికారులను ఆదేశించారు.

**-క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్, ఐజీపీ, ఎస్పీ**

జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా, ఎస్పీ డా.వినీత్ జోరున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఒక పక్కన పాలనా పరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోపక్క వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు డివిజన్ స్థాయి మండల స్థాయి అదికారులను అప్రమత్తం చేస్తూ తగు సూచనలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ తన ప్రయాణిస్తున్న వాహనం నుండే గోదావరి వరదల సహాయ క కార్యక్రమాల్లో పనిచేసే అధికారులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి ఎగువ నుండి వస్తున్న వరద వల్ల నేటి రాత్రికి 56 అడుగులకు వచ్చే అవకావం ఉందని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బూర్గంపహాడ్ మండలంలోని ముంపుకు గురయ్యే సారపాక, ఎస్టీ కాలనీ, నాగినేనిప్రోలు, బూర్గంపహాడ్ ఎస్సీ కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఎస్ఆర్ఎస్‌పీ, కడెం ప్రాజెక్టుల నుండి దాదాపు 8లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదిలారని, ప్రస్తుతం 12లక్షల క్యూసెక్కుల నీరు గోదావరిలో ప్రవహిస్తుందని, దీనికి ఈ 8లక్షల క్యూసెక్కుల నీరు కలిస్తే రాత్రి 10 గంటల తరువాత అకస్మాత్తుగా గోదావరి పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని, కిన్నెరసాని డ్యాంను జిల్లా ఎస్పీతో కలిసి ఐజీ చంద్రశేఖర్ పరిశీలించారు. ప్రస్తుత వరద ఉధృతిపై నీటిపారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్యాం, వాగులు, నదులు వద్దకు సరదాగా వరద ఉధృతిని చూసేందుకు వచ్చి ప్రమాదాల భారిన పడవద్దని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**-గోదావరి ఉధృతి తగ్గే వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశం**

గోదావరి వరదల సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి బ్రిడ్జి, చెరువు కట్టపై నుండి వరద ఉధృతిని మంత్రి పువ్వాడ పర్యవేక్షించారు. అనంతరం ఐటీసీ గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ వినీత్, వరదల ప్రత్యేక అధికారి అనుదీప్, ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్, ఏఎస్పీ పారితోష్ పంకజ్, లైబ్రరీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణలతో సమీక్ష నిర్వహించారు. రానున్న 48 గంటల వరకు ఇదే పరిస్థితి కొనసాగనున్న నేపధ్యంలో అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధుల్లో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో రహదారులపై, లో లెవెల్ బ్రిడ్జిలపై వరద నీరు ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారాయని, కావున ప్రమాద పరిస్థితులను ప్రజలకు వివరించి అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పాల్వంచ, భద్రాచలం, నాగారం, కిన్నెరసాని బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని అక్కడ నిత్యం పోలీస్ సిబ్బందికి నియమిం, మెడికల్ ఎమెర్జెన్సీ అయితే తప్ప రాకపోకలు నియంత్రించాలని జిల్లా ఎస్పీ వినీత్‌కు సూచించారు.

# అధైర్య పడకండి .. మేమున్నాం

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఎన్డీఆర్ఎఫ్ టీంతో కలిసి సహాయక చర్యలు**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త**

కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులకు పలు ఆదేశాలు ఇస్తున్నారు. ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, పద్మావతి నగర్, బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ప్రాంతాల్లో నివాసంలోకి వరద నీరు చేరడంతో లోతట్టు ప్రాంతాల నిర్వాసితులకు ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ మేరకు వరదలో తిరుగుతూ ఇంకా పునరావాస కేంద్రాలకు వెళ్లని వాళ్లను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని మంత్రి సూచించారు. వరద నీటిలో ఇంటింటికి వెళ్లి బాధితులను కలిసి ధైర్యం చెప్పారు. ఇళ్లలో ఉండొద్దు అని, వరద పెరిగే ప్రమాదాలు లేకపోలేదని అధికారులకు సహకరించాలని సూచించారు. గతంలో ఎన్నడూ ఇంతటి వర్షాలు చూడలేదని స్థానిక ప్రజలు మంత్రి పువ్వాడతో మాట్లాడారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు ఒక పక్క, వివిధ ప్రాజెక్ట్స్ గేట్స్ ఎత్తివేయటం మరో పక్క తద్వారా గోదావరి వరద పోటెత్తిందని మంత్రి పువ్వాడ వారికి చెప్పారు. ఎవ్వరూ అధైర్యపడొద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా మిమ్మల్ని ఆదుకుంటుందని, నయాబజార్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాలస కేంద్రా లకు వెళ్లాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రిసిటీ, పంచా యతీరాజ్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి హెల్త్ పలు ప్రభుత్వ శాఖల అధికా రులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలతో మాట్లా డుతూ మేమున్నాం అంటూ వారిలో ధైర్యం నింపారు. అత్యవసరం అయి తే తప్పా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని మంత్రి పువ్వాడ విజ్ఞప్తి చేశారు. అకారణంగా ప్రజలను ఎవరిని బయటకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, ఇరిగేషన్ అధి కారులందరూ ముంపు ప్రాంతాల్లోనే ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి పువ్వాడ వెంట కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియరళ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, తహశీల్దార్ శైలజ, అధికారులు ఉన్నారు.

# ముంచిన మున్నేరు

అజయ్‌కుమార్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఖమ్మం నగరానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపింది. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, ఎఫ్‌సీఐ రోడ్, మోతీనగర్, వెంకటేశ్వరకాలనీ, బొక్కలగడ్డ, పద్మావతి నగర్ ప్రాంతాల ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించారు. గత 50 ఏళ్ల చరిత్రను తిరగరాస్తూ ఖమ్మం మున్నేరు వరద నీరు ప్రవహిస్తుంది. కాల్వ ఒడ్డు బ్రిడ్జి ఇప్పటికే మూసివేయగా, గురువారం ఖమ్మంలోని ప్రకాశ్‌నగర్ వద్ద ఉన్న నూతన బ్రిడ్జిని కూడా అధికారులు మూసివేశారు. బ్రిడ్జి అండర్ స్లాబుకు వరద నీరు తాకుతూ భారీగ ప్రవహిస్తుంది. పై నుంచి వరద ప్రవాహం పెరిగితే కరుణగిరి బ్రిడ్జి సైతం మూసేసే అవకాశాలు ఉన్నాయి. వరద నీరు ఇప్పటికే కోట నారాయణపురం గ్రామాన్ని చుట్టుముట్టింది. ఎఫ్‌సీఐ ప్రాంతం, సమ్మక్క సారక్క రోడ్డు ప్రాంతం, కాల్వ బోర్డు, మోతీ నగర్, ప్రకాశ్‌నగర్, ధంసలాపురం ,కొత్తూరు తదితర లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు ముందస్తుగానే తరలించారు. బాధితులకు కాల్వ ఒడ్డు, నయాబజార్ స్కూల్, కళాశాల, గాంధీ చౌక్‌లోని ఉమెన్స్ కళాశాలలో ఉన్న పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాదాపు 2వేల మంది పునరావాస కేంద్రంలో ఉన్నారు. భారీగా మున్నేరు ప్రవహిస్తుండడంతో కొందరు ప్రజలు భవనాలపై ఉన్నారు. వారిని రెస్క్యూ టీం సురక్షితంగా బయటకు తరలించారు.

# రంగంలోకి ఎన్‌డిఆర్ఎస్ బృందం

**-ఎన్‌డీఆర్ఎఫ్‌తో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ**

**-పలువురిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలింపు**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగింది. ఖమ్మం నగరంలో వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గంట గంటకు పెరుగుతున్న గోదావరి ఉధృతిని మంత్రి పువ్వాడ జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్‌తో కలిసి అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వరదలో తిరుగుతూ ప్రజలను అప్రమత్తంగా చేయగా పలు ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎస్ సిబ్బందితో బోట్‌లో ఇంటింటికీ వెళ్ళి క్షుణ్ణంగా వెతుకుతూ మైక్ ద్వారా వరదలో మునిగిన ఇంటి ముందు పిలుస్తూ, ఇంకా ఇళ్ళల్లో చిక్కుకున్న వారిని రక్షించారు. ఎన్‌డీఆర్ఎఫ్ కమాండర్, ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ నేతృత్వంలో విశాఖపట్నం నుండి వచ్చిన ప్రత్యేక బృందం లోతట్టు ప్రాంతాలైన పద్మావతి నగర్, గుర్రం ఫంక్షన్ హాల్ ప్రాంతం, మంచికంటి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం విస్తృతంగా పర్యటించి ఇళ్లలో, మెడపైన మిగిలి ఉన్న బాధితులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# మున్నేరులో ఇద్దరు గల్లంతు

**ఖమ్మం, ప్రభాతవార్త**

వరద నీరు ఇంట్లోకి రావడంతో వస్తువులను ఇంటిపైకి చేర్చి తిరిగి వస్తుండగా ఒక్కసారిగా పెరిగిన వరద ఉధృతిలో ఇద్దరు గల్లంతైన ఘటన ఖమ్మం నాయుడిపేట గ్రామం వద్ద గురువారం చోటు చేసుకుంది. కాగా వరదకు కొట్టుకుపోతున్న క్రమంలో జల్లి రాంబాబు అనే వ్యక్తి చెట్టును పట్టుకోగా స్థానికులు అతడిని కాపాడారు. మరో వ్యక్తి పెంద్ర సతీష్ అనే వ్యక్తి గల్లంతవడంతో స్థానికులు అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# కిన్నెరసాని మహోగ్రరూపం

**హైలెవెల్ వంతెనలపై ప్రవాహం మండలానికి నిలిచిన రాకపోకలు**

**ముంపు ప్రాంతాల్లో ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ రేగా పర్యటన**

**గుండాల, జులై 27 ప్రభాతవార్త :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని వాగులు వంకలు గురువారం ఉప్పొంగి ప్రమాదస్థాయిని మించి ప్రవహించాయి. గతంలో ఎన్నడూలేని విధంగా వరద ఉధృతికి కిన్నెరసాని వాగు మహోగ్రరూపం దాల్చడంతో వాగు పోటు వేయంతో వాగుల పరిసర గ్రామాలైన ముత్తాపురం, నర్సాపురం, సాయనపల్లి, మోద్దుగులగూడెం, తూరుబాక, దామరతోగు తదితర గ్రామాల్లో సుమారు 58కి పైగా పూర్తిగా ఇళ్ళు నీటమునిగాయి. సుమారు అర్ధరాత్రి వేళ వరద పోటు వేయడంతో గాఢ నిద్రలో ఉన్న ప్రజలు నీళ్ళతడికిలేచి చూడటంతో ఇళ్ళల్లో వరద కమ్ముకుంది ఒక్క సారిగా ప్రజలు చిన్న పిల్లలతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళారు. మరికొంత మంది ఇళ్ళ పైకప్పులపైకి వెళ్ళి ప్రాణాలు కాపాడుకున్నారు. వరదలో ఇళ్ళలోని వస్తువులు, ఎరువులు, పశువులు కొట్టుకుపోయాయి. ముంపు ప్రాంతాల్లో మండలానికి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలను



కాపాడారు. గతంలో ఎన్నడూ మండలంలో ఇలాంటి పరిస్థితులు ఎదురు కాకపోవడంతో అదికార్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఈ పరిస్థితిని అంచనా వేయలేకపోయారు. ముత్తాపురం గ్రామంలో ఒక్కసారిగా వచ్చిన వరద కారణంగా ఒకే ఇంటిపై 12 మంది ఉంటంతో ఆ ఇళ్ళు సైతం మునిగిపోతుండటంతో ఎంపిపి ముక్తి సత్యం గ్రామస్తుల సహకారంతో చేపలుపట్టే పడవల సహాయంతో వారిని తీసుకొని ఒడ్డుకు చేర్చారు. ముంపు ప్రాంత ప్రజలను స్థానిక హైస్కూల్, ముత్తాపురం ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. ముత్తాపురం ప్రభుత్వ పాఠశాలలో రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో 150 మంది కి భోజనం ఏర్పాటు చేసారు. మండలంలో ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పంచాయితీరాజ్, పోలీస్‌లు వివిధ శాఖల అధికార్లు ముంపుప్రాంత ప్రజలను అప్రమత్తం చేసారు. వందల ఎకరాల్లో రైతులు వేసిన పంటలు వరదకు కొట్టుకుపోయాయి. అంతే కాకుండా వాగుల పరీవాహక ప్రాంతాల్లో విద్యుత్ లైన్‌లు నేలకొరగగా, ట్రాన్స్‌ఫార్మర్‌లు కొట్టుకపోయాయి. ఇప్పటికి మండలంలో వరదల కారణాంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ముత్తాపురం ఎట్టి లక్ష్మినారాయణ ఇంట్లు ఉంచిన ప్రత్తి 100 క్వింటాళ్ళు, గుండాలకు చెందిన సీతయ్యకు చెందిన సుమారు 30 క్వింటాళ్ళు ప్రత్తి వరదలో కొట్టుకుపోయింది. ముత్తాపురం గ్రామంలో ఏకలవ్య పాఠశాల వరదలో సగానికి పైగా నీట మునిగింది ప్రస్తుతం నిర్మాణంలో ఉండటంతో పెను ప్రమాదం తప్పింది, ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీలు 200 మంది ప్రభుత్వ పాఠశాలకు తరలించారు.

ముంపు ప్రాంత ప్రజలను ఆదుకుంటాం : ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు భారీ వర్షాల కారణంగా ముంపుప్రాంతాల్లో ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు శుక్రవారం పర్యటించారు. బాధితులను ఓదార్చి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ముంపు ప్రజలకు భోజన సదుపాయంతోపాటు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని అధికార్లను ఆదేశించారు. వరదలపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అంచనావేయాలని ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ముంపు ప్రాంత కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు



దుమ్ముగూడెం ప్రభాతవార్త:
భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో దుమ్ముగూడెం మండలంలోని ఎల్.ఎన్.రావుపేట గ్రామానికి చెందిన 25 వరద బాధిత కుటుంబాలను దుమ్ముగూడెం మండల అధికారులు సీతానగరం గ్రామం వద్ద ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి గురువారం ఉదయం తరలించారు. అదేవిధంగా సున్నంబట్టి, ఎం.కాశీనగరంలోని ముంపు ప్రాంత ప్రజలను మంగువాయిబాడువాలోని ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. గోదావరి పరివాహక గ్రామమైన ఎల్ఎన్ రావు పేట గ్రామం చుట్టూ వరద నీరు చేరడంతో దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్ ఎంపీడీఓ ముత్యాలరావులు ఆ గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న ప్రజలతో మట్లాడి ముందు జాగ్రత్త చర్యగా పునరావాస కేంద్రానికి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. పునరావాస కేంద్రంలో వరద బాధిత కుటుంబాలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## వరదనీటి ప్రవాహంతో నిలిచిన రాకపోకలు

గార్ల, జూలై27 ప్రభాతవార్త:
కురుస్తున్న వర్షాలకు నలుమూలల వరదనీటితో రోడ్లపై జోరుగా ప్రవహిస్తుండటంతో బుధవారం రాత్రి నుండియే ఇతర మండలాల, గ్రామాల నుండి మండల కేంద్రానికి ఎక్కడి రాకపోకలు అక్కడే నిలిపోయాయి. అల్పపీడన ప్రభావంతో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా ఒక మోస్తరు నుండి భారిగా కురుస్తున్న వర్షాల కారణంగా మండల కేంద్రానికి కూతవేటు దూరంలో రాంపురం గ్రామానికి సమీపంలో ఉధృతంగా వరదనీటితో చెక్‌డ్యాం మీదుగా పొంగి ప్రవహిస్తుండగా వైకుంఠదామం, పంటపొలాలు మునిగిపోయి సత్యనారాయణ పురం వెళ్ళే రహదారి మీదుగా ప్రవహిస్తుంది. గార్ల డోర్నకల్ రహదారి మార్గంలో బంధంవాగు బ్రిడ్జిమీదుగా ఉధృతంగా ప్రవహించడం, వయాపోవారం మీదుగా ఖమ్మం వెళ్ళే రహదారి మార్గంలో గోపాలపురం సమీపంలో గంగమ్మతల్లి గుడివద్ద వరదనీరు రోడ్డుమీదుగా ప్రవహించడంతో చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి రాకపోకలు నిలిచిపోయాయి. అంతేకాకుండా రైల్వేఅండర్ బ్రిడ్జి వరదనీటితో నిండిపోవడంతో మండల కేంద్రానికి జీవంచిపల్లికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నలుమూల వరదనీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో పోలీస్, రెవిన్యూ, గ్రామపంచాయితీ, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు వాహనదారులు, బాటసారులు రాకపోకలు సాగించకుండా తగు చర్యలు చేపట్టి సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. మహిళలు గంగమ్మతల్లికి కుంకుమ, పసుపులు చల్లించి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి గంగమ్మతల్లి శాంతించాలని కోరుకున్నారు.

## జలదిగ్బంధం రాంపురం ఎస్సికాలనీ



గార్ల, జూలై27 ప్రభాతవార్త:
పాఖాలయేటి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాంపురం గ్రామంలోని లోతట్టు ఎస్సికాలనీకి వరదనీరు చేరడంతో జలదిగ్బంధంలో చిక్కుకుంది. గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సమీపంలోని పాఖాలయేరు వరదనీటితో పొంగి ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతమైన ఎస్సికాలనీకి వరదనీరు చేరాయి. రెవిన్యూ, గ్రామపంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ముందస్తు జాగ్రత్తగా కాలనీ వాసులను ఇండ్లను ఖాళీచేయించి పంచాయితీ కార్యాలయంలో ఆశ్రయం కల్పించి వారికి కావాల్సిన వస్తువులు, భోజనం అందిస్తున్నారు. వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ రాంపురం గ్రామంలో లోతట్టులో ఉన్న ఎస్సి కాలనీని సందర్శించి అధికారులు తీసుకుంటున్న జాగ్రత్త చర్యలను పర్యవేక్షిస్తు వరదనీటిని ఎప్పటికప్పుడు అంచనావేస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలని తగు సూచనలు సలహాలు చేశారు.

## వీరు కుటుంబానికి జడ్పీటీసి ఆర్థిక సాయం అందజేత



కామేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :
గోవింద్రాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర వీరు ఇటీవల మరణించడంతో వారి దశదినకర్మకు జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ తనవంతుగా ఆర్థిక సహాయాన్ని వారి కుమారులు అజ్మీరాదేవు, కిషన్‌లకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవింద్రాల గ్రామ శాఖ అధ్యక్షులు ఆలోత్ లక్కు, హట్కార్ కిషన్, మండల నాయకులు ఆలోత్ శివ, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్, వార్డు మెంబర్ అజ్మీరా స్వామి, సీనియర్ నాయకులు సపావట్ వీరన్న, లాక్యా ఆలోతు భాస్కర్, భూక్యా బిక్యా, అజ్మీరా నెహ్రూ, లకావత్ వాచ్య, ఆలోత్ మంగు, భూక్యా బొర్ర సపావట్ లాలు, భూక్యా నరేష్, కిషన్, మంగు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ వాగుపై సత్వరమే వంతెన నిర్మించాలి...



కామేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :
కామేపల్లి మండలం కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారులన్ని పొన్నెకల్, బుగ్గవాగు రోడ్డుపై నుండి వంతెన పై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని బర్లగూడెం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోత్ వీరునాయక్ తెలిపారు. గురువారం బుగ్గవాగును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... 2 జిల్లాల ప్రయాణీకులకు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇబ్బంది కలుగుతుందని అనేకసార్లు ప్రజాప్రతినిధులకు ఈ విషయంను విన్నవించారు. ఇల్లందు శాసన సభ్యురాలు బానోతు హరిప్రియ నాయక్, గిరిజన శాఖమంత్రివర్యులు సత్యవతి రాథోడ్ బ్రిడ్జి నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని త్వరగా వివరించారు. ఈ కార్యక్రమంలో బర్లగూడెం ఉద్యోగ సంఘం అధ్యక్షులు బాణోత్ వీరునాయక్, గ్రామ ఉద్యోగులు మూడ్ శ్రీనివాస్, మూడ్ సాములు, బానోత్ సంఘం, యువకులు బానోత్ చక్రి, దారావత్ సక్రు, దారావత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో వరద కాల్వలు తవ్వకం



కామేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో పలుచోట్ల వర్షపునీరు నిలువ ఉండి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో స్పందించిన సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం కూలీల సాయంతో కాల్వలు తీయించి నీరు నిల్వ లేకుండా చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్ పాల్గొన్నారు.

## ప్రజలు చేపల వేటకు వెళ్ళొద్దు

కురవి, జూలై27, ప్రభాతవార్త
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని పలు వాగులు, వంకలు మత్తడి పోస్తున్నాయని దీంతో ప్రజలు చేపల వేటకు వెళ్తున్నారని ఎవరు కూడా వెళ్లొద్దని మండల అధికారులు కోరుతున్నారు. రోడ్లపై నీరు చేరడంతో అధికసంఖ్యలో ప్రజలు చేపలవేటకు వెళ్తున్నారని తద్వారా నీటి ఉధృతికి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఎవరు కూడా అలాంటి సహసాలకు పాల్పడొద్దని సూచించారు.

## నేరాలు-దారుణాలు

### వాగులో పడి యువకుడి గల్లంతు

కరకగూడెం,ప్రభాతవార్త:



వాగులో పడి యువకుడు గల్లంతైన ఘటన కరకగూడెం మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం మండలం కన్నాయిగూడెం పంచాయితిలోని బంగారుగూడెం గ్రామానికి చెందిన పొడెం పాపారావు బుధవారం రాత్రి తనఆటోలో కిరాయికి పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గోవిందాపురం,బంగారుగూడెం,గ్రామాల మధ్యలో ఉన్న దుప్పితోగు వాగు ఉధృతంగా బ్రిడ్జీ మీద నుంచి ప్రవహిస్తుండగా గమనించని పాపారావు సులభంగా వాగును దాటవచ్చుఅనుకొని ఆటోను బ్రిడ్జి మీద నుంచి పోనిచ్చాడు,వరద ఉధృతికి ఆటోతోసహా యువకుడు వాగులోపడి కొట్టుకుపోయాడు. ఈ క్రమంలో వెనక వస్తున్న మరో ఆటో డ్రవర్ గమనించి విషయాన్ని పోలీసులకు,గ్రామస్తులకు తెలిపాడు ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు..ఆ సమయంలో ఆటోలో ఎవరు ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## ముంపు ప్రాంతల్లో పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



కరకగూడెం,ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న



వర్షాలకు వాగులు,వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి శాసన సభ్యులు రేగా కాంతారావు కరకగూడెం,మోతె,తదితర గ్రామాల్లో పర్యటించి పెద్దవాగు వరద పరిస్థితిని పరిశీలించారు. భారివర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఎవరికి ఏ సహాయం కావాలన్నా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో నీరు నిలిచిన చోట అధికారులు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజలు సాధ్యమైనంత వరకు అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు ఏడూళ్ల బయ్యారం సీఐ రాజగోపాల్,ఎంపీడీవో,ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తధితరులు పాల్గొన్నారు..

## వరద బాధితులకు భోజనం ఏర్పాటు చేసిన ఇక్బాల్

కరకగూడెం,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని కరకగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో గురువారం వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు.కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు కునుసోత్ సాగర్,నాగబండి వెంకటేశ్వర్లు,సయ్యద్ ఉమర్ పాల్గొన్నారు..




# అధికారులంతా పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి పువ్వాడ సమీక్ష



భద్రాచలం ప్రభాతవార్త:

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో అధికార యంత్రాంగం వరదలు పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గోదావరి వరదల సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి బ్రిడ్జి, చెరువు కట్టపై నుండి వరద ఉధృతిని మంత్రి పువ్వాడ పర్యవేక్షించారు. అనంతరం ఐటీసీ గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ వినీత్, వరదల ప్రత్యేక అధికారి అనుదీప్, ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్, ఏఎస్పీ పారితోష్ పంకజ్, లైబ్రరీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణలతో సమీక నిర్వహించారు. రానున్న 48 గంటల వరకు ఇదే పరిస్థితి కొనసాగనున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధుల్లో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో రహదారులపై, లోలెవెల్ బ్రిడ్జిలపై వరద నీరు ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారాయని, కావున ప్రమాద పరిస్థితులను ప్రజలకు వివరించి అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పాల్వంచ, భద్రాచలం, నాగారం, కిన్నెరసాని బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని అక్కడ నిత్యం పోలీస్ సిబ్బందికి నియమిం, మెడికల్ ఎమెర్జెన్సీ అయితే తప్ప రాకపోకలు నియంత్రించాలని జిల్లా ఎస్పీ వినీత్‌కు సూచించారు. ప్రజలు ప్రభుత్వంకు సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు. మరో 48 గంటల పాటు అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించిన నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల్లో మంచి వసతులు, సౌకర్యాలు కల్పించాలని, వారికి అవసరం అయ్యే అన్ని సమకూర్చాలని కోరారు. ముందస్తు చర్యల్లో భాగంగా అదనపు పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని, ముంపునకు గురయ్యే ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అలాగే నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా చేపట్టాలని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న వారికి సేవలందించాలని పేర్కొన్నారు. అత్యవసర సేవలకు తప్పనిసరిగా ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాల సేవలను వినియోగించుకోవాలని, జిల్లాలోని పరిశ్రమల ఆధ్వర్యంలో ఉన్న రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు

## ముంపు ప్రాంత బాధితులను పరామర్శించిన టీడీపీ నాయకులు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకుల బృందం గురువారం గోదావరి వరదకు ముంపు అయిన ప్రాంతాలను సందర్శించి, ముంపు బాధితులను పరామర్శించి, వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ప్రసిద్ధిగాంచిన ఈ రామాలయాన్ని, భద్రాచలం డివిజన్‌ని ఇప్పటికైన ముంపు నుండి కాపాడే చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్, కోనేరు రాము, చిట్టి బాబు, తాళ్లూరి కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమ్మినేని శ్రీనివాసరావు, నూతలపాటి దాసన్న, కొడాలి చంటి, నాళ్ళ రాజా అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతంలో పర్యటించిన సిపిఐ నేతల బృందం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భారీ వర్షాలకు ముంపుకు గురైన జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో సిపిఐ జిల్లా బృందం పర్యటించారు. గోదావరి పరివాహక గ్రామమైన పినపాక నియోజకవర్గం పరిధిలోని బూర్గంపహాడ్ కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా నేతృత్వంలోని నాయకులు బృందం గురువారం పర్యటించి గోదావరి వరద ముంపుతో ఇండ్లు నీట



మునిగి కుటుంబాలను సందర్శించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పంటలు, దెబ్బతిన్న ఇండ్లను అంచనావేసి పరిహారం అందేలా అధికార యంత్రాంగా ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బూర్గంపహాడ్ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వర్రావు, జిల్లా సమితి సభ్యులు అలవాల సీతారాంరెడ్డి, పేరాల శ్రీనివాస్, పేరం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

కేజీబీవీ హాస్టల్ విద్యార్థులతో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి మునిగేల శివ, ప్రశాంత్ గురువారం సమావేశం నిర్వహించారు. వాష్ రూమ్‌స శుభ్రంగా లేవని, హాస్టల్ ఆవరణలో చెత్త, మిగిలిన అన్నం వేయడం వల్ల ఈగలు, దోమలు విపరీతంగా వస్తున్నాయని విద్యార్థినిలు చెప్పారు. వసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో జేసీ పర్యటన



చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలో గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో ముంపు ప్రాంతమైన మేడువాయి కాలనీ గ్రామంలోని ప్రజలను ముందస్తు జాగ్రత్తలో భాగంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పునరావాస కేంద్రానికి గ్రామస్తులను తరలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు తగు సూచనలు, సలహాలు అందజేశారు. పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న నిర్వాసితులకు సకల సౌకర్యాలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట చర్ల తహసిల్దార్ భరణిబాబు, ఎస్ఐలు వెంకటపయ్య, సూరి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొసరాజు రాజా, కొత్తపల్లి రామాంజనేయులు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కాకి అనిల్, సోషల్ మీడియా ఇంచార్జి పంజా రాజు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన సిపిఎం బృందం



భద్రాచలటౌన్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో వరద ముంపుకు గురైన కుటుంబాలకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముంపుకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాకారం అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం నన్నపనేని స్కూల్‌ను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఉన్న ముంపు బాధితులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



దుమ్ముగూడెం ప్రభాతవార్త:

భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య గురువారం దుమ్ముగూడెం మండలంలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా



గోదావరి నది పరివాహక గ్రామమైన సున్నంబట్టి గ్రామానికి పడవపై ప్రయాణించి గ్రామప్రజలతో మాట్లాడారు. అనంతరం మంగువాయిబాడవ ఆశ్రమ పాఠశాలలోని పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. పునరావాస కేంద్రంలో ఉన్న సున్నంబట్టి, ఎం కాశీనగరం గ్రామాలకు చెందిన వరద బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. పునరావాస కేంద్రం వద్ద అందుతున్న సందుపాయాలను వరద బాధితులను అడిగి తెలుసుకున్నారు.

## ముంపు ప్రాంతాల్లో పటిష్ట భద్రత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల పరిధిలోగల లోతట్టు పరివాహక ప్రాంతాల్లో పాల్వంచ డిఎస్‌పి వెంకటేష్ స్థానికంగా ఉంటూ ప్రజలను ఎవ్వటికవ్వుడు అప్రమత్తం చేస్తూ, వారి పోలీస్ బృందాలను వరద సమీపంలో ఉంచి, ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టి మండలం మొత్తం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

# జడ్పీచైర్మన్ లింగాల'లకు సిఎం కెసిఆర్ ఫోన్

## -నియోజకవర్గంలో వరదల పరిస్థితులపై ఆరా-అధికారులతో సమీక్షిస్తూ వివరాలు ఇవ్వాలని ఆదేశం



మధిర,జూలై27ప్రభాతవార్త

మధిర నియోజకవర్గంలో తీవ్రవర్షాల నేపథ్యంలో పరిస్థితులపై ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖర్‌రావు బిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్, జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్‌కు గురువారం సాయంత్రం ఫోన్‌చేశారు. మధిర, ఎర్రుపాలెం, చింతకాని మండలాలలో వర్షప్రభావంతో మున్నేరు. కట్లేరు, వైరాఏరులలో వరద పరిస్థితులను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్న కమల్‌రాజ్ మధిరలోని ఆయన నివాసంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి స్వయంగా ఫోన్‌చేసినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా నియోజకవర్గం పరిధిలోని నదులు, చెరువుల పరిస్థితి, రహదారులకు అంతరాయం, వర్షప్రభావంతో ఆస్థి, ప్రాణనష్టం, పంటల పరిస్థితులపై ఆయన సమాచారాన్ని అడిగినట్లు లింగాల తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితీరాజ్, వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకోవాలని, అధికారులను సమన్వయంతో పనిచేయడంతో పాటు అందుబాటులో ఉండాలని ఆదేశించడం, వారి ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వానిక తెలియచేయాలని, అలాగే జిల్లా కలెక్టర్‌తో కలిసి జిల్లా పరిధిలోని పరిస్థితులపై ఆరా తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు జడ్పీచైర్మన్ తెలిపారు. సుమారు పదినిమిషాలకు పైగా తనతో సిఎం వర్షాలు, వరదల పరిస్థితులపై మాట్లాడినట్లు ఆయన తెలిపారు.

# ప్రారంభించి నెలలు గడవకముందే మరమ్మత్తులు

## -రూ.5.5కోట్లతో చేపట్టిన ట్యాంక్‌బండ్ పనులపై విమర్శలు -పారదర్శకమైన విచారణ చేపట్టాలని సిపిఐ డిమాండ్



మధిర,జూలై27ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో బాగంగా పట్టణంలోని పెద్దచెరువును పర్యాటకంగా అభివృద్ధిచేసేందుకు గాను రూ.5.53కోట్ల అంచనాతో చేపట్టిన పనుల నాణ్యతాప్రమాణాలపై ప్రజల్లో విమర్శలు వెలువెత్తుతున్నాయి. రెండునెలల క్రితం ట్యాంక్‌బండ్ పనులను పూర్తి రాష్ట్రరవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో ప్రారంభోత్సవం చేయించిన ఈపనుల విషయంలో అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపం వెరసి కోట్ల రూపాయలను వెచ్చించి పర్యాటకంగా సుందరీకరణ దిశగా చేపట్టిన ఈట్యాంక్‌బండ్ పనులు, రహదారి నిర్మాణం పనులు ఆదరాబాదరాగా పూర్తిచేయడంతో మధిర పట్టణం నుండి మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట మీదుగా మండలంలోని ఇతర గ్రామాలకు రహదారిగా ఉన్న ఈప్రాంతంలో రహదారిపై నెర్రలు ఏర్పడడం, చేపట్టిన పనులలో పటిష్టత లేకపోవడంతో పైపులైన్లు లీకేజీలు, వర్షపునీరు నిలబడిపోవడం వంటి సమస్యలు ఎదురౌతున్నాయి. నిర్మాణపు పనులు పూర్తిచేసి ప్రారంభించి రెండునెలలు పూర్తికాకుండానే మరమత్తు పనులను చేపడుతుండడం నాణ్యతా పరిస్థితులకు నిదర్శనంగా మారింది. ట్యాంక్‌బండ్‌పై ఉన్న రహదారి నిత్యం రద్దీగా ఉండేదిగా, ఓమోస్తారు వాహనాల రాకపోకలను కొనసాగించేదిగా ఉండడంతో ప్రస్తుతం చేపడుతున్న మరమ్మత్తు పనుల విషయమై, కట్ట పటిష్టతపై ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మరమ్మత్తుల పేరుతో తీసిన గుంటను పూడ్చకపోవడం, వర్షపునీరు ఆగుంటలో చేరడంతో ఎప్పటిలాగే ప్రయాణాలు సాగిస్తున్న ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడడం, తీవ్రగాయాల పాలుకావడం జరుగుతున్నది. ఈక్రమంలో బుధవారం రాత్రి మండల పరిధిలోని సిద్దినేనిగూడెం గ్రామానికి చెందిన షేక్‌మదార్‌బీ(55)షేక్‌జాని(35), షేక్‌షఫి(25)లు ద్విచక్రవాహనాలపై వస్తూ గుంటలో పడి తీవ్రంగా గాయపడడంతో వీరిని మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్యాంక్ బండ్ పనులు పూర్తయి నెలలు కూడా గడవకముందే మరమత్తులను చేపడుతుండడం ఈపనుల నాణ్యతవిషయమై ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. గతంలో 2010-12 సం. రకాలంలో ఆనాటి ప్రభుత్వం చేపట్టిన చెరువుకట్ట అభివృద్ధి పనుల విషయంలో ఇరిగేషన్‌శాఖతో పాటు, రైల్వే ఇంజనీరింగ్ శాఖ అధికారులు చెరువుకట్ట పటిష్ఠత, భూమి సాంద్రతలపై పరిశీలనలు, పరిక్షలు నిర్వహించిన అనంతరం ఈకట్టను నల్లమట్టితో ఎక్కువశాతం పోయడం జరిగిందని, దీని వలన తీవ్రవర్షాల పరిస్థితులు, చెరువు సామర్ధ్యానికి మించి నీటినిల్వలను ఉంచడం వంటి సందర్భాలలో భూమిపొరల్లో తేడాలు సంబవించే అవకాశం ఉన్నదని గుర్తించారు. తద్వారా కట్టకు సంబందించి పనులను చేపట్టేందుకు గాను పూర్తిస్థాయిలో కాంక్రీట్‌వర్క్‌ను చేపట్టిన తరువాత మాత్రమే కట్టపై రహదారి నిర్మాణాలు లేదా ఇతర అభివృద్ధి పనులను చేపట్టాలని సూచిస్తూ ప్రత్యేకంగా నివేదికలను నాటి పంచాయితీ అధికారయంత్రాంగానికి, జిల్లా అధికారులకు ఇవ్వడం జరిగింది. అయితే ప్రస్తుతం చేపట్టిన పనులలో బాగంగా ఆనివేదికలను పరిగణలోకి తీసుకోకుండాన అధికారులు అంచనాలను తయారు చేయడం, తదనుగునంగానే గుత్తేదారు పనులను పూర్తిచేయడం జరిగిందని నాటి ప్రజాప్రతినిధులు అధికారులు అభిప్రాయపడడం గమనార్హం. పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని, పర్యాటకంగా సుందరీకరణతో కూడిన అనుభూతులను అందించేందుకు ప్రస్తుతం చేపట్టిన పనులపై పారదర్శకమైన తనిఖీని, పరిశీలనను క్వాలిటీకంట్రోల్‌తో పాటు ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులపై విచారణ జరపాలి

**(బెజవాడరవిబాబు,సిపిఐజిల్లా నాయకుడు)**



మధిర పట్టణంలోని చెరు వుపై నిర్మాణం చేపట్టిన అభి వృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమగ్ర మైన విచార ణకు ఆదేశిం చాలని సిపిఐ జిల్లా కార్య దర్శివర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు డిమాండ్‌చేసారు. ప్రభుత్వం అభివృద్ధి పనుల కింద రూ.కోట్లతో చేపట్టిన పనులలో నాసిరకం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నదని అన్నారు.

# రైలునుండి జారిపడి వ్యక్తి దుర్మరణం

మధిర,జూలై27ప్రభాతవార్త



రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి ఓగుర్తుతెలియని వ్యక్తి మృత్యువాత పడిన సంఘటన మధిర రైల్వే జిఆర్‌పి పోలీస్‌అవుట్‌పోస్ట్ పరిధిలోని మధిర-మోటమర్రి స్టేషన్ల మధ్య గురువారం జరిగింది. ఇందుకు సంబందించి ఖమ్మం జిఆర్‌పి ఎస్‌ఐ పి. భాస్కర్‌రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రమాదప్రాంత మీదుగా దిగువకు ప్రయాణిస్తున్న రైలునుండి ప్రయాణికుడు పడిపోయి తీవ్రగాయాలతో చనిపోయినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇతను సుమారు 45ఏళ్ళవయస్సు కలిగి ఉన్నాడని, ఇతని కుడికాలికి నాలుగువేళ్ళుమాత్రమే ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇతనికి సంబందించిన ఎటువంటి ఆధారం సంఘటనాస్థలంలో లభ్యంకాలేదని తెలిపారు. ఖమ్మంలోని అన్నంఫౌండేషన్ సభ్యులసహకారంతో మృతదేహాన్ని ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిమార్చురీలో భద్రపర్చడం జరిగిందని, ఇతనికి సంబందించిన కుటుంబ సభ్యులు కాని, సంబంధీకులెవరైనా గుర్తిస్తే 9963641484, 9493218856 నెంబర్లకు కాల్‌చేసి సమాచారం అందించాలని ఎస్‌ఐ కోరారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.




## రైతుల పక్షపాతి కేంద్ర ప్రభుత్వం



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండలం సిద్దార్థ ఫెర్టిలైజర్ మన గ్రోమోర్ సందేశిస్తూ రైతులకు ప్రధాని నరేంద్ర మోడీ వివిధ సబ్సిడీ రూపంలో రూ.24వేలకు పైగా అందిస్తున్నారని, ఒక ఎకరంకు రైతు వాడే రసాయనక ఎరువుల మీద రూ.18వేలు కిసాన్ సన్మాన్ నిధి కింద రూ.6వేలు కలిపి రూ.24వేలు రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని రైతులకు తెలియజేస్తూ, ఇంకా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల పక్షపాతిగా రైతుల సంక్షేమ కోసం పనిచేస్తున్నారని నరేంద్ర మోడీకి మండల బీజేపీ శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర సభ్యులు నూతక్కి నరసింహారావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పుప్పాల చంద్రమౌలేశ్వరరావు, మండల అధ్యక్షులు ముక్కుపాటి శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా ఇంచార్జి దేవరకొండ కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల కార్యదర్శి అచ్చారావు, ఐటీ సెల్ అధ్యక్షుడు పసుపులేటి రామకృష్ణారావు, మండల ఉపాధ్యక్షుడు మల్లెల మోహన్‌రావు, కిసాన్ మోర్చా గ్రామ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాంకు ఘననివాళి



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు భారతదేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, కండ్రిక సర్పంచ్ భూక్య నాగమణి రాము, యువజన అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవికుమార్, భీమవరం గ్రామశాఖ అధ్యక్షులు మందడపు బాబు, కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొని ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి, అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు.

## అలుగు పోస్తున్న గార్ల పెద్ద చెరువు

గార్ల, జులై27 ప్రభాతవార్త:

అల్పపీడనంతో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా మోస్తరు నుండి భారిగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు పొంగుతూ వరదనీరు భారిగా గార్ల పెద్ద చెరువుకు చేరుతుండటంతో నిండుకుండలా చెరువు వరద నీటితో పరవళ్ళు తొక్కుతు గురువారం అలుగు పోసింది. పైప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో పంట పొలాలు, చెక్‌డ్యామ్‌లు, చెరువులకు వరద నీరు భారిగా చేరుతుంది. గార్ల పాకాల యేరు వరదనీటితో చెక్‌డ్యాం మీదుగా పొంగి ప్రవహిస్తుంది. గార్ల నుండి రాంపురం, మద్దివంచ పంచాయితీ గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయినాయి.

# వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు



చంద్రుగొండ, జూలై 27 - ప్రభాతవార్త:

చంద్రుగొండ మండలంలోని అయ్యన్నపాలెం గ్రామానికి చెందని షేక్ గాలీబ్‌పాషా అనే వ్యకినత అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే... అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన షేక్ గలీబ్‌పాషా అనే వ్యక్తి బుధవారం కుటుంబ కలహాల నేపద్యంలో భార్యతో గొడవపడి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్క చేయకుండా తన బైక్‌పై సీతాయిగూడెం వెళ్లే మార్గమధ్యలో ఉన్న వాగు వద్ద తన బైక్, చెప్పులను వదిలి అదృశ్యయ్యాడు. అటుగా వెళ్తున్న గ్రామస్తులు కొందరు గాలీబ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో రాత్రి వాగు వద్దకు వెళ్తుండగా మోటార్‌సైకిల్ వారిదేగా గుర్తించిన కుటుంబ సభ్యులు గ్రామాల్లోను, బందువులకు స్నేహితులకు పలుచోట్ల వెతికిన ఫలితం లేకపోవడంతో రాత్రి 11 సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో తండ్రి



ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాత్రి సమయం కావడంతో గురువారం ఉదయం కుటుంబ సభ్యులతో పాటు బందువులు, గాలీబ్, వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడేమోనని వాగులో వెతికేందుకు ప్రయత్నించినా బుధవారం కురిసిన భారీ వర్షానికి సీతాయిగూడెం వాగు పెద్ద ఎత్తున పొంగి ప్రవహిస్తుందని పోలీసులు ప్రజలు అటుగా వెళ్లేందుకు వీలు లేకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా గాలీబ్ ఇంటి వద్ద విషాద ఛాయలు అలము కున్నాయి. ఒక్కగానొక్క కొడుకు ఏమయ్యాడు అని తండ్రి రోధన... కొడుకు అదృశ్యమైన వార్త తెలిసిన తల్లి గుండెపోటుతో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. భర్తకు ఏమైందోనని అతని భార్య మౌన రోధన... అక్కడున్న వారినందరినీ కంటతడి పెట్టించింది. రాత్రి నుంచి తండ్రి కనిపించకపోవడంతో పిల్లలు డాడీ కావాలని ఏడుస్తున్న తీరు అందరిని కలచి వేస్తోంది.

## బీఎస్పీ ఆధ్వర్యంలో మొక్కలు నాటి వినూత్న నిరసన

లక్ష్మీదేవిపల్లి, జూలై 27 - ప్రభాతవార్త:



గొల్లగూడెం నుంచి కారుకొండ రామవరం వరకు వెళ్లే ప్రధాన రహదారి ఎదురుగడ్డ వద్ద మున్సిపల్ మురికినీరు రోడ్డుపై చేరి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అరికట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఎదురుగడ్డ వద్ద ప్రధాన రహదారిపై మొక్కలు నాటి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మునర్సిపాలిటీ వారు లకు చెందిన మురుగునీరు వచ్చి రోడ్డుపై చేరుతుందని, మున్సిపాలిటీ మురుగు నీటిని పంచాయతీకి వదలడమేంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, బట్టు శ్రీను, తేజావత్ నరేష్, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

లక్ష్మీదేవిపల్లి, జూలై 27 - ప్రభాతవార్త:



మండలంలో వరద ప్రభావిత గ్రామాలైన బంగారుచెలకలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, సీఐ రమాకాంత్‌లు సందర్శించారు. కిన్నెరసాని బ్రిడ్జిని పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎస్సై ప్రవీణ్‌ను ఆదేశించారు. వరద ఉధృతి తగ్గేంత వరకు బ్రిడ్జి మీద నుంచి రాకపోకలను ఆపాలని ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని తెలిపారు.

## ఎమ్మెల్యే జలగంను కలిసిన వీరబాబు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 27 - ప్రభాతవార్త:



తెలంగాణ హైకోర్టులో కేసు గెలిచి కొత్తగూడెం శాసనసభ్యులుగా ఎన్నికైన జలగం వెంకటరావును హైదరాబాద లోని తన నివాసంలో జిల్లా నాయకుడు వీరబాబు, ఐదో వార్డు కౌన్సిలర్ తలుగు అనీల్‌లు మర్యాద పూర్వకంగా కలివారు. ఆయన పుష్పగుచ్ఛాలు శుభాకాంక్షలు తెలిపారు.

## మద్యం దుకాణాల ఏర్పాటుకు గ్రామసభ

చంద్రుగొండ, జూలై 27 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలో రెండు మద్యందుకాణాల ఏర్పాటుకు గురువారం చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు సుమారు 300 మంది హాజరయ్యారు. గ్రామ సభలో మద్యం దుకాణాల ఏర్పాటుకు సమ్మతమేనని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ ఎస్సై అశోక్, గ్రామ కార్యదర్శి ఉపేందర్, సర్పంచి బాబురావు పాల్గొన్నారు.

## అలుగు పారిన వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు

చంద్రుగొండ, జూలై 27 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలోని అతిపెత్త ప్రాజెక్టు అయిన వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు అలుగు పారింది. ప్రాజెక్టులోకి 9 అడుగుల స్థాయిలో నీరు చేరిందని ఐబీ డీఈ కృష్ణ శంకర్ తెలిపారు. అలుగు ధ్వంసం కావడంతో ప్రాజెక్టుకు ప్రమాదం జరగకుండా కొంత నీటిని బయటకు వదిలివేసినట్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మిర్చి నారును మండల వ్యవసాయ అధికారి వినయ్ పరిశీలించారు. కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, జూలూరుపాడు సీఐ శ్రీనివాస్, ఎస్సై విజయలక్ష్మీలు అన్ని గ్రామాల్లో పర్యటించి లోతట్టు ప్రాంతాల్లో కల్వర్టులు, వంతెనలపై నుంచి నీళ్లు ప్రవహిస్తుండగా ఆయా ప్రాంతాల్లో రాకపోకలు నిలిపి బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## కేజీబీవీలో వైద్య శిబిరం ఏర్పాటు

చంద్రుగొండ, జూలై 27 - ప్రభాతవార్త:



చంద్రుగొండలో కస్తూర్బా విద్యాలయంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కనకం తనూజ తన సిబ్బంది కేజీబీవీకి వచ్చి విద్యార్థుల ఆరోగ్యాలను పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వర్షాలు కురుస్తున్న తరుణంలో విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. వైద్య సిబ్బంది పద్మ, కిరణ్, ఇమాం, పుల్లమ్మ, రాధ పాల్గొన్నారు.




## నేడు మాలమహానాడు జిల్లా విస్తృత స్థాయి సమావేశం


కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 27 - ప్రభాతవార్త:



ఈ నెల 28వ తేదీన శుక్రవారం మద్యాహ్నం 3 గంటలకు మాలమహానాడు జిల్లా విస్రృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. బస్టాండ్ సెంటర్‌లోని టీఎస్ యూటీఎఫ్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ సమావేశం ఉంటుందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని, జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర కమిటీ సభ్యులు, ఐదు నియోజకవర్గాల అధ్య క్షుడు, కమిటీ సభ్యులు, అన్ని నియోజకవర్గ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి అశోక్, హరినాథ్, కనకయ్య, మూర్తి, ఈశ్వరయ్య, మోహన్, రామస్వామి, మధు, రాజేశ్వరరావులు పాల్గొన్నారు.

## మెడికల్ స్పెషలిస్టు కన్సల్టెంట్‌గా ఎంపికైన వైద్యులకు నియామక ఉత్తర్వులు అందజేత

కొత్తగూడెం, జూలై 27 - ప్రభాతవార్త:



సింగరేణిలోని ప్రధాన ఆస్పత్రిలో సహా అన్ని ఏరియా ఆస్పత్రుల్లో ఒక ఏడాది కాలవ్యవధితో కాంట్రాక్టు పద్దతిలో మెడికల్ స్పెషలిస్టు కన్సల్టెంట్ వైద్యుల నియామకం కోసం ఇటీవల సింగరేని ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ (పా) బలరాం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో అర్హత సాధించిన 13 మంది వైద్యులకు గురువారం ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను జీఎం పర్సనల్ బసవయ్య నిర్వహించి ఉత్తర్వులు అందజేఉశారు. సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు సింగరేణి ప్రధాన ఆస్పత్రి సహా అన్ని ఏరియా ఆస్పత్రులను ఆధునీకరించామని, వైద్యులు అందుబాటులో ఉండేలా చూసేందుకు వీలుగా వైద్యులకు నియామకం చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, వేణుగోపాలరావు, డీవైసీఎంవో సునీల, అధికారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అదికారికి సన్మానం

కొత్తగూడెం, జూలై 27 - ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన కార్యాలయం పర్సనల్ విభాగంలో డీవైపీఎంగా పనిచేస్తూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఈఈ సెల్‌కు బదిలీపై వెళ్తున్న గట్టు స్వామిని జీఎం పర్సనల్ ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్య, ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు గట్టు స్వామి, శివకుమార్, వెంకట సీతారామారావు, వెల్ఫేర్ పీఏ వరప్రసాదరావు పాల్గొన్నారు.

# -ఇళ్లల్లోకి వరదనీరు ... ప్రజల అవస్థలు

## - పంట పొలాలు కాలువలు, చెరువు తూములు ఎక్కడ...

*చుంచుపల్లి, జూలై 27 - ప్రభాతవార్త:*

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గత 5,6 రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ఎగువ కురిసిన వరద నీరు మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లోని వార్డుల్లో డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకొని పోయి వరద నీరు రోడ్లపై ప్రవహించి ఇండ్లలోకి చేరి ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా అనేక గ్రామ పంచాయతీల్లోని వార్డుల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికంతటికి ప్రధాన కారణమైనటువంటి గతంలో పొలాలకు నీరు వెళ్లే కాలువలు ఎక్కడ... చెరువు తూములు ద్వారా నీటి కాలువలు ఎక్కడ... ప్రధాన రహదారులపై షాపు యజమానులు డ్రైనేజీలు మూసివేయటమే ప్రధాన కారణమని... ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ముఖ్య కారణమే మండలంలో పెద్ద పంచాయతీగా ఉన్న విద్యానగర్ గ్రామ పంచాయతీలోని, ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారికి జీవిమాల్ నుంచి భవిత ఆస్పత్రి వరకు, ఈకే విద్యాలయం ప్రధాన రహదారిపై ప్రతీ వర్షాకాలంలోనూ ఈ సమస్య ఎదురవుతూనే ఉన్నది వర్షం పడిందంటే చాలు ఈ రహదారులపై వరద నీరు చేరి మోకాలు లోతు వరద నీరు చేరి ట్రాఫిక్ జామ్ అవ్వడం పరిపాటిగా మారింది. ఆ సమయంలో అధికారులు, గ్రామ పంచాయతీ పాలకులు తూతూ మంత్రంగా జేసీబీతో హడావిడి చేసి నీరును ఆ సమయం వరకే తొలగించి చేతుల దులుపుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలా కాకుండా వరదనీరు రహదారులపై ప్రవహించకుండా రోడ్లపై ప్రవహించకుండా పంట పొలాల్లోకు వెళ్లే కబ్జా అయిన కాలువలను వెలికితీసి చెరువు తూముల ద్వారా నీరు వెళ్లే కాలువలను వెలికి తీసి ఖమ్మం ప్రధాన రహదారిపై వెలిసిన పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ యజమానుల షాపుల ముందు మూసివేసిన డ్రైనేజీలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడితే తప్ప ఎప్పటికీ మార్పు రాదని ప్రజలు చెప్పుకుంటున్నారు.

# కిసాన్ సమృద్ధి యోజన ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న రైతులు

*జూలూరుపాడు, జూలై 27 - ప్రభాతవార్త:*

మండలంలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో కోరమాండల్ కంపెనీ, ఫెర్టిలైజర్స్ డీలర్స్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ప్రారంభించే కిసాన్ సమృదినద యోజన లైవ్ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులకు స్క్రీన్ ఏర్పాటు చేసి చూపించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల కోసం ఎరువులకు భారీ ఎత్తున సబ్సిడీ ఇచ్చి రైతుల్ని ఆదుకుంటున్నారని, ప్రరధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజనను మోడీ ప్రారంభించారని, దీనివల్ల రాష్ట్రంలో ఎరువులు రిటైల్ దుకాణాలు ఇక ప్రధాని కిసాన్ సేవ కేంద్రాలుగా పనిచేస్తాయని, ఇక్కడ నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అన్ని కూడా లభ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, మాదినేని సతీష్, భూక్యా శ్రీను, సిరిపురపు ప్రసాద్, భూక్యా రాజేష్, కే.వాసు గంగాధర్, ఎండీటీ భద్రం, డీలర్లు ఆళ్ల మధుబాబు, నాగేశ్వరరావు, ఎడ్లపల్లి సీతారాములు, సురేష్, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# రానున్న 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి

*కరీంనగర్ ప్రభాతవార్త:*

జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు మరో 24 గంటలలో భారీ నుండి అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉన్నందున జిల్లా నుండి క్షేత్రస్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.గోపి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం నుండి ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఇరిగేషన్, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ బి.గోపి టెలికాన్ఫరెన్స ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తు రానున్న 24 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలుగా మారే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలియజేసినందున లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, రోడ్ల నుండి వరదలు ప్రవేశించే చోట్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు వారికి భోజన ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. చెరువులు, కెనాల్ నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఇప్పటి వరకు హుజురాబాద్ నియోజకవర్గంలో ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, శంకరపట్నం, రామడుగు చొప్పదండి మండలాలలో అత్యధికంగా వర్షపాతం నమోదైందని, అక్కడి అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తమ మండల పర్యటించాలని అన్నారు. మండల ప్రత్యేకాధికారులు, మండల స్థాయి అధికారులతో సమన్వయమై క్షేత్రస్థాయిలో పర్యటిస్తు ఎప్పటికప్పుడు సమస్యలపై జాగ్రత్తచర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామస్థాయి అధికారులు గ్రామాల్లోనే నైట్ హాల్ట్ చేయాలని, రానున్న 24 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అమ్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా నిర్వహించాలని, పంచాయతీరాజ్ శాఖ సానిటేషన్ కార్యక్రమాలను చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెరువులలో వాటర్ లెవెల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, చెరువుల గండ్లు పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, డిపిఓ వీరా బుచ్చయ్య, డిఆర్డీఓ శ్రీలత, డిఎస్ఓ సురేష్, డిఎంహెచ్ఓ లలిత దేవి, డిఐఓ అస్మత్ అలీ, బీసీ డబ్ల్యూఓ రాజ మనోహర్, డిఎండబ్ల్యూ మధుసూదన్, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ జయశంకర్, మున్సిపల్ ఎస్ఈ నాగమల్లేశ్వర్, ఏవో భగవత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే బీజేపీ లక్ష్యం

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*

బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తుందని, రైతు సంక్షేమమే దేశ సంక్షేమమం, దేశ సంక్షేమమే బిజెపి లక్ష్యం అనే విధంగా రైతును రాజు చేయడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని, ప్రధానమంత్రి కృషి సమృద్ధి కేంద్రాలతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరానున్నాయని బీజేపీ నేత, మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం అన్నారు. పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభోత్సవం,ం ప్రధాని మోడీ సందేశం కార్యక్రమాలను గురువారం కరీంనగర్‌లోని వైశ్య భవన్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడానికి బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం మాట్లాడుతూ.. ప్రధాని మోడీ రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతర ఆలోచన చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఏటా వివిధ రకాల ఎరువుల కొరకు ఒక ఎకరాం పొలానికి ఒక రైతుకు కేంద్రం సబ్సిడీ రూ.18,632 అందిస్తుందని, పంట సహాయం కోసం ఏడాదికి ప్రతి రైతుకి రూ.6వేలు కిసాన్ సమ్మాన్ నిధి అందిస్తుందని, మొత్తానికి ఒక ఎకరానికి రూ.24,632 అందిస్తు రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. కేంద్రం ఒక రైతుకి ఒక యూరియా పైన వచ్చే అసలు ధర రూ.2503 ఉంటే కేంద్ర సబ్సిడీ రూ.2236 భరిస్తుందని, రైతుకు ధర రూ.267కు లభిస్తుందన్నారు. అలాగే డిఎపిపైన ఒక రైతుకి వచ్చే అసలు ధర రూ.3771 ఉంటే కేంద్ర సబ్సిడీ రూ.2422 అందిస్తుందని,, రైతుకు ధర రూ.1350 లభిస్తుందన్నారు. రైతులందరూ ఈ విషయాలను గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణరావు, జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ, నరహరి లక్ష్మారెడ్డి, అవుదుర్తి శ్రీనివాస్, శ్రీధర్, చింతల కిషన్, రమణ, నవీన్, మహిపాల్, శ్రీరాములు, ఐపిఎల్ నిఖిల్, క్రిబ్ కో ప్రేమతేజనాయుడు, కోరమండల్ రాజేష్, ఫ్యాక్ట్ రామకృష్ణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# వర్ష బీభత్సానికి బ్రిడ్జి ధ్వంసం

*ఇల్లెందు రూరల్, జూలై 27 - ప్రభాతవార్త:*

ఇల్లెందు మండలంలోని రేపల్లెవాడ గ్రామ పంచాయతీలోని కట్టుగూడెం గ్రామానికి వెళ్లే రహదారి గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కూలిపోవడం జరిగింది. నూతనంగా నిర్మించిన తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. నీటి ప్రవాహంలో కొట్టుకొని పోవడం జరిగింది. గ్రామ ప్రజలు నిత్యం ఆ రహదారి గుండా తమ ప్రయాణాలను వ్యవసాయ పనులకు గాను కట్టుగూడెం గ్రామానికి నిత్యం వెళ్లే ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ రహదారి నిర్మాణంలో కాంట్రాక్టర్ లోపమేనని ప్రజలు అంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి రహదారి పనులు ముమ్మరం చేసి రైతులకు నూతన రహదారిని ఏర్పాటు చేయాలని వాపోతున్నారు. తహసీల్దార్ కృష్ణవేణి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు. రైతులు , కూలీలు వేరే దారి గుండా వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ధర్మావత్ దేవా, సాంబశివరావు, బింగి కృష్ణ పాల్గొన్నారు.

# పాపకొల్లులో వైద్య శిబిరం

*జూలూరుపాడు, జూలై 27 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాపకొల్లు గ్రామంలో గురువారం మెడికల్ క్యాంపును నిర్వహించారు. మొత్తం 103 మందికి వైద్య పరీక్షలు చేయగా 3 ఫీవర్ కేసులు, 10 మందికి దగ్గు జలుబు, ముగ్గురి నుంచి రక్త పూతలు సేకరించినట్లు డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈస్ రత్నకుమారి, హెచ్‌వీ రాధిక, ఏఎన్ఎంలు తార, పార్వతి, ఆశాలు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన

*పాల్వంచ, జూలై 27 - ప్రభాతవార్త:*



మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారికి గురువారం అర్చకులు సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. మొత్తం 108 సువర్ణ పుష్పాలతో అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజనీకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, కీలారు నాగమల్లేశ్వరరావు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, ప్రాణాల దృష్ట్యా సబ్బితం జలపాతం సందర్శన నిలిపివేత

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:*

పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామంలో గల గౌరీ గుండాల జలపాతం సందర్శనకు ఎవరూ రావొద్దని పోలీసులు సూచించారు. ప్రత్యేక పోలీసు బందో బస్తు కూడా ఏర్పాటు చేసిన నిషేధాజ్ఞలు విధించిన కూడా పోలీసు వారి మాటలను పట్టించుకోకుండా తాత్కలిక ఆనందాల కోసం, కొందరు మాధ్యమాల్లో పోస్టుల కోసం, సెల్ఫీ మోజులో పడి, స్నేహితులతో సరదా కోసం యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, సబ్బితం జలపాతం వద్ద బుధవారం కరీంనగర్‌కు చెందిన మానుపాటి వెంకటేష్ అనే యువకుడు మృతి చెందాడని, గతంలో కూడా ప్రమాదాలో చోటు చేసుకొని మృత్యువాత పడ్డారని, ప్రజల రక్షణ, ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని సందర్శనను నిలిపివేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో వర్షాల దృష్ట్యా జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుందని, పోలీసు చెక్ పోస్టు, పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, యువకులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలనికోరారు.

వార్త



# ముంచిన మున్నేరు

















ఖమ్మం నగరానికీ కష్టం వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్నేరు నగరాన్ని ముంచేసింది. గత చరిత్రను తిరగరాస్తూ గురువారం రాత్రి సమయానికి 30.10 అడుగులకు చేరడంతో లోతుట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. బయ్యారం చెరువు, ఆకేరు నదుల నుండి భారీగా వరద మున్నేరులో చేరడంతో రానున్న 24గంటల్లో మున్నేరు ఉధృతి మరింత పెరిగే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తుంది. అదే జరిగితే ఖమ్మం నగరానికి ఇతర ప్రాంతాలకు పూర్తిగా సంబంధాలు తెగిపోనున్నాయి. అజయ్‌కుమార్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఖమ్మం నగరానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపింది. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, ఎఫ్‌సీఐ రోడ్, మోతీనగర్, వెంకటేశ్వరకాలనీ, బొక్కలగడ్డ, పద్మావతి నగర్ ప్రాంతాల ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించారు.



# పొంచి ఉన్న ముప్పు

















భద్రాచలం వద్ద గోదావరి గురువారం ఉదయం 9 గంటలకు 50.50 అడుగులకు చేరుకుని ఉధృతంగా ప్రవహించింది. అయితే వరద ఉధృతి 10 గంటల నుండి క్రమక్రమంగా నెమ్మదిస్తూ రాత్రి 11 గంటలకు 46.40 అడుగులకు తగ్గి శాంతించినట్లు కనపడుతున్నది. కానీ గోదావరి ఎగువ భాగాన ఉన్న ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరు ఉపనదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మేడిగడ్డ వద్ద లక్ష్మీబ్యారేజీ నుండి 85 గేట్లు తెరిచి 8,21,280 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ భాగానికి విడుదలైంది. అదేవిధంగా సరస్వతి బ్యారేజీ కూడా ఉప్పొంగడంతో 30 గేట్లు తెరిచి 72,780 క్యూసెక్కుల వరద నీరు గోదావరిలోకి ప్రవహిస్తుంది.



# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

## అధికారులకు పలు సూచనలుచేసిన ఐటీడీఏ పీఓ

*అశ్వాపురం,జులై27,ప్రభాతవార్త.*

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని,ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులు సమాచారం చేరవేయాలని ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం ఆయన మండల పరిధిలోని తుమ్మలచెరువు పంచాయతీవద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న లోతువాగును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రాణనష్టం,ఆస్తినష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రమాదం పొంచివున్నచోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయా లని స్థానిక అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహించే వాగులను దాటేందుకు



ప్రయత్నించవద్దని,ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే మండల అధికారులకు,పోలీసులకు సమాచారం చేరవేయాలని తుమ్మలచెరువు సర్పంచ్ బండ్ల సంధ్యారాణి,ఎంపీటీసీ తాటి పూజితకు తెలిపారు.గత వారంరోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.ఇండ్లలోకి నీరు రావడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.బుధవారం రాత్రి కురిసిన భారీవర్షానికి అశ్వాపురం-గొందిగూడెం మధ్యవున్న ఇసుకవాగు పొంగిప్రవహించడంతో గొందిగూడెం,కొత్తూరు,ఎలకలగూడెం,వేములూరు ,మనుబోతులగూడెం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.తుమ్మలచెరువు సమీపంలోని లోతువాగు పొంగి ప్రవహిస్తుండటంతో వెంకటాపురం,మామిళ్ళవాయి,రామవరం,భీమవర ం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మణుగూరు ఏడిఏ తాతారావు,తహశీల్దార్ ఎం ఎ రాజు,ఎంపీడీఓ వరప్రసాద్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జల దిగ్భంధనంలో గ్రామాలు

## -పలు గ్రామాలకు పొంచివున్న ముప్పు

*పినపాక,జులై27,ప్రభాతవార్త.*

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు మండలంలోని పలు గ్రామాలు జలదిగ్భంధనంలో వున్నాయి. చినరావిగూడెంలో లోతట్టు ప్రాంతాల ఇండ్లు నీటిలో మునగగా వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు.బయ్యారం,ఎల్చిరెడ్డిపల్లి గ్రామాలకు ఆనుకొని వున్న పెద్దవాగు పొంగిప్రవహిస్తున్నందున లోతట్టు బాధితులను అధికారులు పోతిరెడ్డిపల్లి పునరావాస కేంద్రానికి తరలించారు.చింతలబయ్యారంలో మూడు ఇండ్లు నేలమట్టం కాగా బాధితులను సురక్షిత ప్రాంత ాలకు తరలించారు,సింగిరెడ్డిపల్లె గ్రామం బుధ వారం నుండి గోదావరి వరదకు తోడు గ్రామానికి ఆనుకొని ప్రధాన రహదారికి మధ్యలోవున్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో రహదారి ధ్వంసం కావడంతో గ్రామం జలదిగ్భంధనంలో వుంది.భూపతిరావుపేట,టి కొత్తగూడెం గ్రామాలకు గోదావరి వరద పోటెత్తడంతో అధికారులు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.పినపాక,బోటిగూడెం,సీతంపేట వరదనీరు లోతట్టు ప్రాంతాలవారి ఇండ్లలోకి చేరడంతో స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు



సమన్వయపరచి పునరావాసకేంద్రాలకు తరలించారు. మండలంలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా వుండేందుకు తహశీల్దార్ చల్ల ప్రసాద్ నేతృత్వంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు,ఎంపీఓ,ఏడూళ్ళబయ్యారం సీఐ రాజగోపాల్, సబ్ఇన్స్పెక్టర్ నాగూల్ మీరాఖాన్ నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 27 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో వరదబాదితుల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని గురువారం మణుగూరు స్పెషల్ ఆఫీసర్ మనోహర్, మిషన్భగీరధ డీఈ బ్రహ్మదేవ్, తహశీల్దార్ కె.నాగరాజు, కమిషనర్ ఉమామహేశ్వరరావులు సందర్శించి పరిశీలించారు. అక్కడ ఉన్న సమస్యలను వరదబాదితులను అడిగి తెలుసుకున్నారు. పుసరావాస కేంద్రంలో 201మంది వరదబాదితులు ఉన్నట్లు వారికి అన్నిరకాల వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, జులై 27 :*

మణుగూరు మండలంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు గోదావరి వరద ప్రభావితప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు గురువారం పర్యటించారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, వైస్ఎంపీపీ కేవీ.రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, సుబ్బారెడ్డి, తిరుమలేష్ పాల్గొన్నారు.



## లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో భోజన వసతి



*మణుగూరు, ప్రభాతవార్త, జులై 27 :*

మణుగూరు లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వరదబాదితులకు, ఆర్టీసీ బస్డ్రైవర్లకు భోజనవసతి కల్పించారు.ఎడతెరిపిలేకుండా కురుస్తు న్న వర్షాలతో ఇండ్లలోకి నీరురావడంతో నిరాశ్రయులుగా మారిన కుటుంబాలతో పాటు, వరంగల్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్టీసీ డ్రైవర్లకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు లయన్స్క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ సెక్రెటరీ మీరాహుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, భూక్యా ప్రసాద్, తార పాల్గొన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

### - విద్యార్థులను ఇండ్లకు పంపవద్దు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 27 :*

వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో గోదావరి వరదలు పెరుగుతున్నందున విద్యార్థులను పాఠశాల నుంచి బయటికి పంపవద్దని, ఇండ్లకు కూడా వెళ్లేందుకు అనుమతి ఇవ్వవద్దని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటీడీఏ సహప్రాజెక్టు అధికారి, ఇన్చార్జి ఆర్సీవో, డీడీట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్రాజు అన్నారు. గురువారం మినీగురుకులం పాఠశాల, పోస్ట్మెట్రిక్ హాస్టల్ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. హాస్టల్, పాఠశాలల్లో వంటగదులను, తరగతి గదులను పరిశీలించారు. గోదావరి వరద పెరుగుతున్నందున మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో పాటు వాగులు, వంకలు పొంగి గ్రామాలకు వెళ్లేందుకు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. పిల్లలు ఎవరైనాసరే ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నిస్తే అనుమతించవద్దన్నారు. శానిటేషన్పై ప్రత్యేక దృష్టి పెట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న ఆహారప దార్థా లను పిల్లలకు పెట్టవద్దని, వేడిగా ఉన్న ఆహారాన్ని మాత్రమే పెట్టాల న్నారు. హాస్టల్ పరిసరాలలో క్రిమికీటకాలతో పాటు విషపూరిత పాములు సంచరిస్తాయని రాత్రి వేళల్లో విద్యార్థులను బయటికి రాకుండా చూడాలన్నారు. ఎవరైనా విద్యార్థులు అస్వస్థతకు గురైతే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్య సేవలు అందేలా చూడాలన్నారు.




## 20అడుగులకు చేరిన తుమ్మలచెరువు నీటిమట్టం

*అశ్వాపురం,జులై27,ప్రభాతవార్త.*



గత వారంరోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అతిపెద్ద సాగునీటివనరైన తుమ్మలచెరువు నీటిమట్టం గురువారం మధ్యాహ్నానికి 20అడుగులకు చేరింది.24గంటలలో చెరువులోకి 6అడుగుల నీరు చేరింది. ఆయకట్టుకింద రైతులు వానాకాలం వరినాట్లు ప్రారంభించారు.తుఫాన్ ముగిసేలోగా చెరువు నిండుతుందని ఆయకట్టు రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.తుఫాన్ ప్రభావంతో మండలంలోని కుంటలు,చెరువులు నిండుతాయనే ఆనందం ఒకవైపు గోదావరి వరదలకు లోతట్టు ప్రాంతాల వరినారుమళ్ళు మునిగిపోతాయనే బెంగ మరోవైపు రైతులను వెంటాడుతోంది.

## కిసాన్ సమృద్ధి కేంద్రాలు ప్రారంభం



*అశ్వాపురం,జులై27,ప్రభాతవార్త.*

దేశవ్యాప్తంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలను గురువారం ప్రధాని నరేంద్రమోడీ రాజస్థాన్లో ప్రారంభించారు.మండలకేంద్రంలో శ్రీనివాస, దుర్గాభవాని,ఆంజనేయ ఆగ్రో ఏజెన్సీ మరియు ఇఫ్కో వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రధాని ప్రత్యక్ష ప్రసారాన్ని బీజేపీ నాయకులు తిలకించారు. బీజేపీ రాష్ట్రనాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్మెంట్ కమిటిసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కిసాన్ సమృద్ధి కేంద్రాలద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులతోపాటు కేంద్రం రైతులకు అందిస్తున్న పథకాల గురించి తెలుసుకోవచ్చన్నారు.ప్రధాని సల్ఫర్ కోటెడ్ యూరియాను ప్రారంభించారని అందులోవున్న 80శాతం నత్రజని భూమికి సమగ్రవంతంగా ఉపయోగపడుతుందని తెలిపారు.కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద రైతుకు 2వేల రూపాయల చొప్పున దేశంలోని 8 కోట్ల మంది రైతుల ఖాతాలలో జమ చేశారని తెలిపారు. మార్కెట్లో 2503రూపాయల విలువైన యూరియాను 267 రూపాయలకు, 3771రూపాయల విలువైన డిఏపిని 1350 రూపాయలకు కేంద్రం సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,ఫెర్టిలైజర్ షాపుల యజమానులు నూకారపు బిక్షమయ్య,కోటిరెడ్డి,మల్లెల నవీన్,కోండ్రు పవన్ కుమార్,ఇఫ్కో కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్ బోడెపూడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ నిత్యావసరాల పంపిణీ

*అశ్వాపురం, జులై 27 :*



దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో మండలంలోని బుడుగుబజారు, బట్టీలగుంపు ప్రాంతాలలో వర్షానికి ఇండ్లు కూలిపోయిన, నీటమునిగిన కుటుంబాలకు గురువారం నిత్యావసర సరుకులు అందజే శారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ, శ్యామల, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువుకు కట్టకు మరమ్మత్తులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 27 :*

వరుసగా కురుస్తున్న భారీవర్షాలకు రామానుజవరం గ్రామపంచాయతీలోని కొత్తచెరువు కట్ట తెగిపోవడంతో వెంటనే గమనించిన రైతులు మరమ్మత్తులు నిర్వహించారు. అక్కడ ఉన్న గ్రావెల్ను తరలించి చెరువు కట్టకు మరమ్మత్తులు నిర్వహించారు. ఈ విషయం తెలిసిన వెంటనే తహశీల్దార్ కె.నాగరాజు, సీఐ ముత్యం రమేష్, ఇరిగేషన్ ఏఈలు సందర్శించి కట్టను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, అక్కి నర్సింహారావు, సర్పంచ్ బాడిష సతీష్, రవి, సిద్ధు, ప్రసాదు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దంచికొట్టిన వాన- అతలాకుతలం అయిన జనం

## - పొంగి ప్రవహిస్తున్న వాగులు

ఇల్లెందు, ప్రభాతవార్త :
వర్షం దంచికొట్టింది. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా నిరంతరంగా వర్షం కురుస్తూనే ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు పొంగి ప్రవహించాయి. చెరువులు నిండుకున్నాయి. అలుగులు పొంగి ప్రవహించాయి. ఇల్లెందు నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వానకు జనం అతలాకుతలం అయ్యారు. భారీ వర్షానికి ఇల్లెందు పట్టణానికి ఆయుపట్టు అయిన ఇల్లెందులపాడు చెరువు అలుగు పొంగి ప్రవహించింది. దీనితో బుధవారం అర్ధరాత్రి ఇల్లెందు నుంచి సత్యనారాయణపురం వెళ్లే మార్గంలోని వంతెన పైనుంచి ప్రవహించడంతో రాకపోకలు నిలిచాయి. అర్ధరాత్రి కూడా ఇల్లెందు



మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లరావు అక్కడికి చేరుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా పర్యవేక్షించారు. నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో మూడొంతులు చుట్టి ప్రవహిస్తున్న ముర్రేడు వాగు తన ఉగ్రరూపం దాల్చింది. కొప్పురాయి-వద్దుగూడెం గ్రామాల మధ్యలో గల కల్వర్టుపై నుంచి పొంగి ప్రవహించడంతో వద్దుగూడెం, ఇప్పలచెలక, రాజారాంతండా, బర్లగూడెం, జంగాలపల్లి, మొట్లగూడెం తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచి పోయాయి. ఇల్లెందు నుంచి మహబూబాబాద్ వెళ్లే



మార్గంలోని నెహ్రూనగర్ వద్ద ఉన్న ఓ కల్వర్టు పై నుంచి అర్ధరాత్రి వరద నీరు పొంగి ప్రవహించింది. నీటి లోతు తెలియక వెళ్లిన మహబూబాబాద్ ఆర్టీసీ డిపో బస్సు వరద నీటిలో ఇరుక్కు పోయి కొంత ఇబ్బంది ఏర్పడింది. నియోజకవర్గ వ్యాప్తంగా వాగులు వర్రెలు పొంగి ప్రవహిస్తున్నాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, మట్టితీత పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. గత మూడు రోజులుగా ఇల్లెందు ఏరియాలోని జేకే ఓసీ, కోయగూడెం ఓసీల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచి పోయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి జనం ఇబ్బందులు పడ్డారు.



## జేకే ఓసీలో డీడీఎంఎస్ పర్యటన



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీలో డీడీఎంఎస్ మైనింగ్ సనత్‌కుమార్.పి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గని మ్యాప్‌ను పరిశీలించి రోజువారి బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్వారీలో పర్యటించి భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలు హాల్‌రోడ్డు, భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం నూతన జేకే ఓసీకి రావాల్సిన అనుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏజెంట్ బి.వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, ఇంజనీర్ చిన్నయ్య, రక్షణాధికారి శివప్రసాద్, సర్వే అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఇల్లెందు మున్సిపల్ నూతన కమీషనర్‌గా కుమారస్వామి



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు మున్సిపల్ కమీషనర్‌గా పోలెపాక కుమారస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కమీషనర్‌గా కొనసాగిన షేక్ అంకుషావలి సొంత జిల్లాకు చెందిన వారు కావడంతో ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో జరుగుతున్న బదిలీల్లో భాగంగా ఆయనను ఇక్కడి నుంచి సీడీఎంఏ అధికారులు బదిలీ చేశారు. ఇల్లెందు మున్సిపాలిటీలో ఏఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న కుమారస్వామికి కమీషనర్ బాధ్యతలు అప్పగించారు. ఆయన ఆ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మేనేజర్ అంకుషావలి, డీఈ నవీన్ మిఠాయిలు తినిపించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లతో సమన్వాయం పరుచుకొని పట్టణ అభివృద్ధిలో నడిపించాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆజాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యువకుడి మృతికి జెడ్పీ చైర్మన్ నివాళి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :
ు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి రమేష్‌లాల్ కుమారుడు వివేక్ సాహూ ఆత్మహత్య చేసుకొన్నారు. ఆయన పార్థీవదేహానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య గురువారం నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, నాయకులు చిల్లా శ్రీనివాస్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్, ప్రసన్నకుమార్‌యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.

### పాపారావు మృతదేహానికి నివాళులర్పించిన విప్ రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:
బుధవారం రాత్రి బంగారుగూడెం గ్రామానికి చెందిన పొడెం పాపారావు వాగులో పడి మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు గురువారం బంగారుగూడెం గ్రామానికి వెళ్లి పాపారావు మృతదేహానికి నివాళులర్పించి,కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ఇల్లెందులో జీపీ కార్మికుల బిక్షాటన

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :
గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారానికి 22 రోజులకు చేరింది. ఇల్లెందులో పంచాయతీ కార్మికులు బుగ్గవాగు వంతెన దగ్గరి నుంచి పాతబస్టాండ్, జగదాంబ సెంటర్, ప్రభుత్వ ఆస్పత్రి, ఆమ్‌బజార్ వరకు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భీమల వెంకటేశ్వర్లు, కామేపల్లి జెడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్, పులి సైదులు, జీవీ భద్రం, మహబూబ్ పాల్గొని ఆర్థిక సహాయం అందించి సంఘీభావం తెలిపారు. 22 రోజులుగా సమ్మె చేస్తున్నా, ప్రభుత్వంలో చలనం లేదని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమానికి జేఏసీ చైర్మన్ తొగర సామేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో కన్వీనర్ జటంగి వెంకన్న, నాయకులు రామిశెట్టి నరసింహారావు, రామళ్ల మోహన్‌రావు, జి.లక్ష్మణ్, వై.రాధాకృష్ణ, సుమలత, కమల, అరుణ, తిరుపతి, మొగిలి, కారంగుల కిరణ్, విజయకుమార్, బి.కిశోర్, కుంజ శ్రీను, అజ్మీర శ్రీను, పడిగ కోటి, సర్వేష్ పాల్గొన్నారు.

## వర్షంతో కూలిన పేదల బతుకులు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



నిరంతరంగా కురుస్తున్న భారీ వర్షాలకు పేదల బతుకులు అతలాకుతలం అయ్యాయి. ఇల్లెందు మండలం విజయలక్ష్మీనగర్, భూపేష్‌నగర్ గ్రామాల్లో వర్షాలకు ఇండ్లు కూలిపోయి పేదలు బజారున పడ్డారు. ఇటుకలతో ఇళ్లు కట్టుకొని రేకులతో జీవనం సాగిస్తున్న పేదలకు వర్షం అడ్డంకిగా మారడంతో బజారున పడ్డారు. రాసపల్లి భాస్కర్ ఇళ్లు కూలిపోయి జీవనాధారం లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన బతుకుదెరువుకు ప్రభుత్వమే దారి చూపాలంటూ వేడుకుంటున్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు వీరిని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధును విమర్శిస్తే సహించేది లేదు : యలమద్ది

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



ఎవరో వేసిన ఎంగిలి మెతుకులు తిని కుక్కల్లా మొరగడం కాదని, బీఆర్ఎస్ పార్టీకే అండదండలతో ఎదిగి అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టిన పొంగులేటి వంచన చేరి అవాకులు, చివాకులు పేలితే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ ఇల్లెందు మండల నాయకులు యలమద్ది రవి హెచ్చరించారు. ఎవరో ఏంటో తెలియకుండా వ్యక్తిగతంగా మాట్లడడమేంటని ఇంకోసారి ఇలా జరిగితే చెప్పుల దండ వేసి ఊరేగిస్తామని హెచ్చరించారు. కేసీఆర్ పుణ్యమా కాంట్రాక్టు పనులు పొంది ఎదిగిన నాయకులు నాలుగు ఎంగిలి మెతుకులకోసం ఆశపడి మాట్లాడితే గుడ్డలూడదీసి తరముతామని హెచ్చరించారు. ఒక వ్యక్తి స్థాయి మరిచి సంబోదనలో మార్పు వస్తే సంస్కారం లేదనే చెప్పొచ్చన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

## పెన్షన్ అదాలత్‌లో సమస్యల పరిష్కారం




ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని మాజీ ఉద్యోగుల పెన్షన్, సీఎంపీఎఫ్‌సమస్యల పరిష్కారం కోసం వైసీవోఏ క్లబ్‌లో గురువారం జీఎం జాన్ ఆనంద్ అధ్యక్షతన పెన్షన్ అదాలత్ నిర్వహించారు. కార్యక్రమానికి కొత్తగూడెం అసిస్టెంట్ కమీషనర్ సీఎంపీఎఫ్ ఎం.కనకమ్మ హాజరై పెన్షన్, సీఎంపీఎఫ్ సంబంధిత సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పెన్షన్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తామని, సమస్యలు తమ దృష్టికి వచ్చేవాటిని సకాలంలో నివృత్తి చేస్తామని తెలిపారు. ఉద్యోగులకు కూడా సమస్యలు ఉన్నట్లైతే నేరుగా సీఎంపీఎఫ్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఫైనాన్స్ అధికారి చిన్ని ప్రసాద్, డీవైపీఎం గుర్రం శ్రీహరి, పి.కృష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, సీఎంపీఎఫ్ సిబ్బంది సీతారాములు, మధుబాబు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి సమీక్షా సమావేశం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి సేవా సమితి ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో వైసీవైఏ క్లబ్‌లో సేవా సమితి ట్రైనర్లతో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సేవా సమితి ద్వారా ఓసీ ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు, సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలపై చర్చించారు. ఆసక్తి గల నిరద్యోగ మహిళలకు, టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సులతో పాటు ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకోనేందుకు ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమతమ వృత్తుల్లో నైపుణ్యత అందిపుచ్చుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, సేవా కార్యదర్శి విజయ సులక్షణ, సేవా సమితి సభ్యులు, ట్రైనర్లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం- పేరుకుపోతున్న చెత్త కుప్పలు

### -కుళ్ళిపోయి వస్తున్న దుర్వాసన తిప్పలు-వర్షాలతో మరింత అద్వానంగా మారిన వైనం-ప్రశ్నార్థకంగా ప్రజారోగ్యం!!

<u>అశ్వారావుపేట అర్బన్/రూరల్ ప్రభాతవార్త:</u>

మండల కేంద్రం అశ్వారావుపేటలో పారిశుద్ధ్యం లోపించింది. ప్రధాన వీధులు మొదలు కొని అంతర్గత వీధుల్లో, రహదారుల పక్కన, ఖాళీ స్థలాల్లో ఎక్కడ చూసిన చెత్త పేరుకుపోయింది. గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై గత



మూడు వారాలుగా నిరవధిక సమ్మెలో ఉన్న నేపధ్యంలో ప్రభుత్వం, పాలకులు, అధికారులు వారి సమస్యలపై శ్రద్ధ చూపక పోవడంతో పట్టణంలో పారశుద్ద్యం పడకేసింది. రోజు రోజుకి చెత్త కుప్పలు పేరుకుపోవడంతో అధ్వానంగా తయారైంది. మరోపక్క ఒక వారం రోజులుగా వర్షాలు పడుతుండటంతో రహదారులు మురికి కూపాలుగా తయారయ్యాయి. చుట్టుపక్కల వారు, ప్రజలు తీవ్ర దుర్వాసనతో అల్లాడిపోతున్నారు. దీంతో ప్రజారోగ్యం ప్రశ్నార్ధకంగా తయారైంది. కార్మికుల సమ్మె కారణంగా గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై ప్రభావం పడుతోంది. దాదాపుగా మూడు వారాలుగా కార్మికులు విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్న క్రమంలో రోడ్లపై చెత్తా చెదారం పేరుకుపోయి దోమలకు, ఈగలకు నివాసమయ్యాయి. డ్రైనేజీ క్లీనింగ్ లేక మురుగు నీటితో చెత్తతో నిండిపోతున్నాయి. గ్రామాల్లో



వీధిలైట్లు కూడా వెలగక పోవడంతో ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపధ్యంలో అధికారులు పోటీ కార్మికులను పెట్టి పారిశుద్ధ్య పనులు చేపట్టే ప్రయత్నం చేసిన అది కార్యరూపం దాల్చలేదు. మండలంలో గల దాదాపు 30 గ్రామ పంచాయతీలలో ఇదే పరిస్థితి. దాదాపు 200ల మంది కార్మికులు విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవస్థంగా తయారై వ్యాధులకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. వర్షాలు పడుతుండటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పారిశుద్ధ్య పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వైరల్ ఫీవర్స్‌పై తీవ్ర ఆందోళన నెలకొంది.

**అసలు కార్మికుల డిమాండ్‌లు ఏమిటి.?**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి ఆద్వర్యంలో ఈనెల 6 నుండి సమ్మె చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.10లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, ఆదాయమున్న పంచాయతీలలో వేతనాల పెంపుకు అనుమతి ఇవ్వాలని, 8గంటల పని విదానాన్ని అమలు చేయాలని, ట్రాక్టర్ డ్రైవర్‌లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని, వయోభారంతో కార్మికులను తొలగిస్తే



కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఏడాదికి మూడు జతల యూనిఫామ్‌లు, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులు తమ డిమాండ్‌ల సాధనకై ఉవ్వెత్తున ఉద్యమం చేస్తుండగా ప్రభుత్వం మాత్రం ఇంతవరకూ ఎటువంటి సంప్రదింపులు గాని, సమ్మె విరమింపు ప్రయత్నాలు గాని చేసినట్లు కనిపించడం లేదు. ఇదే పరిస్థితి ఇంకా కొనసాగితే మరింతగా పారిశుద్యం అద్వానంగా తయారవడంతో పాటు మురికి కూపాలుగా తయారు కానున్నాయి. ప్రజలు కూడా అనేక రోగాల బారిన పడే అవకాశం ఉందని స్తానికులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం



<u>దమ్మపేట, జూలై 27 ప్రభాతవార్త:</u>

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, కార్మికులు సమస్యలపై 3వారాలుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, సమస్యలను పట్టించుకోవడం లేదని కార్మిక జెఏసి నాయకులు పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యల సాధనకై కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించాల్సి ఉండగా ములకలపల్లిలో వాగు పొంగడంతో మార్గం లేకపోవడంతో వాయిదా వేశారు. యదావిధిగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమ్మె శిబిరం వద్ద జెఏసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి ప్రజా సమస్యలపై లేదని కేవలం వచ్చే ఎ న్నికల్లో ఏ విధంగా గెలవాలి, ఏ విధంగా అధికారం చేపట్టాలి అనే వాటిపైనే ఉందని ఆరోపించారు. ప్రజల బాగోగులు కాని, కార్మికుల బాగోగులపై కాని పట్టింపులేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ, సహాయ కార్యదర్శి సంకుపాక ధర్మ, 31 గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ప్రధాన నరేంద్రమోడి

<u>దమ్మపేట, జూలై 27 ప్రభాతవార్త:</u>

రైతు పక్షపాతి భారత ప్రధాని నరేంద్రమోడి అని బిజెపి నియోజకవర్గ నాయకులు భూక్యా ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు అద్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కిసాన్ సన్మాన్ నిధి రూ.2లక్షల40వేల కోట్లు మంజూరి చేయడం జరిగిందని అన్నారు. ఈ కేంద్రాల్లో రైతులకు కావల్సిన వ్యవసాయ పరికరాలు, పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు, నీటి నాణ్యత భూసార పరీక్షలు ఇలా పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. పంటపొలాల్లో డ్రోన్‌లను వినియోగించే విధానంపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువుల షాపుల యజమానులు, రైతులు, బిజెపి కార్యకర్తలు మడివి రవి, బాలాజీ, విశ్వేశ్వరావు, సాంబశివరావు, సత్యనారాయణ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## మణిపూర్ హింసాకాండను ఖండించిన కాంగ్రెస్

<u>అశ్వారావుపేట అర్బన్, జూలై 27 ప్రభాతవార్త:</u>



మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మొగళ్ళపు చెన్నకేశవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులపై దేశ ప్రధాని స్పందించి వెంటనే చొరవ తీసుకొని హింసను ఆపాలని డిమాండ్ చేశారు. జాతీయ జెండాలో మూడు రంగులు కలిసి ఎలా ఉన్నాయో దేశంలో హిందూ, క్రైస్తవ, ముస్లింలు కూడా అలానే కలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, జల్లిపల్లి దేవరాజ్, రమేష్, జూపల్లి ప్రమోద్, మేకా అమర్‌నాద్, నాగలక్ష్మి, కృష్ణ, రమాదేవి పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

<u>అశ్వారావుపేట రూరల్, జూలై 27 ప్రభాతవార్త:</u>

వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీకాంత్ సూచించారు. గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వర్షానికి పాములు, తేళ్ళు, విష పురుగులు రోడ్లపైకి వస్తాయి కావున ప్రజలు అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని, తడి చేతులతో విద్యుత్ స్తంభాలను తాకరాదని, ప్రధాన రహదారులపై వాహన దారులు నెమ్మదిగా వెళ్ళాలని తెలిపారు. మండలంలోని వాగొడ్డుగూడెం వాగు పొంగి ప్రవహిస్తుండగా అటుగా వెళ్ళేవారు ఊట్లపల్లి మీదుగా వెళ్ళాలని అన్నారు. ప్రజలు ఎవరూ చేపల వేటకు వెళ్ళరాదని, ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ఇచ్చిన నేపథ్యంలో విద్యార్థులు వాగుల వద్దకు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




## మణిపూర్ ఘటనపై శాంతిర్యాలి




<u>దమ్మపేటరూరల్,జులై 27 ప్రభాతవార్త :</u>

ప్రపంచంలోని మానవులందరి హృదయాలను కలచివేసిన అమానవీయ మణిపూర్ ఘటనకు నిరసనగా మండల ఫెల్లోషిప్ ఫాదర్స్, యన్‌సిసి ఆధ్వర్యంలో గురవారం ఇక్కడ శాంతి ర్యాలీ నిర్వహించారు. నెమలిపేట నుండి మందలపల్లి క్రాస్‌రోడ్ వరకు నిరసన తెలిపారు. ఫాస్టర్స్ సంఘం మండల అధ్యక్షులు కిరణ్ , జిల్లా ఉపాధ్యక్షులు సువర్ణకుమార్, యన్‌సిసి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రెసిడెంట్ దైవప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జారెఆదినారాయణ పాల్గొన్నారు. మహిళలను నగ్నంగా పట్టపగలు నడిరోడ్లపై బహిర్గతంగా నడిపించడం, ఉసిగొల్పిన వారిని శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో యెషమా, చంద్రం, సెబాస్టిన్, కిషోర్, శ్యామ్, యేసురత్నం, తిరువీదుల జేమ్స్, దేవయ్య, శేఖర్, ఎలికే ఏసుపాదం, క్రాంతి కుమార్ ఉన్నారు.

## గాయత్రి నగర్ ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన తహసీల్దార్, ఎంపీడీవో



<u>దమ్మపేట ఏజెన్సీ, జూలై 27, ప్రభాతవార్త:</u>

గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంగా దమ్మపేట, పాల్వంచ రహదారితో పాటు గాయత్రి నగర్ జలమయయ్యాయి. గురువారం తహసీల్దార్ స్వామి, ఎంపిడివో నాగేశ్వరరావులు ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. గాయత్రినగర్‌లో ప్రజలను కలిసి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని సమస్య పరిష్కరిసామని హామీ ఇచ్చారు. ప్రజలు తెలిపిన డ్రైనేజీ వ్యవస్థపై పూర్తి స్థాయి పర్యవేక్షించి ఇలాంటి సంఘటలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, మండల పశువైద్యాధికారి మన్యం రమేష్‌బాబు, సీపీఐ నాయకులు యార్లగడ్డ భాస్కర్‌రావు, వార్డు మెంబర్ పగడాల రాంబాబు, సెక్రటరీ ప్రవీణ్, గాయత్రి నగర్ వాసులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన జెడ్పీటిసి

<u>దమ్మపేట, జూలై 27 ప్రభాతవార్త</u>



గండుగులపల్లిలో గ్రామ ఏకలవ్య గురుకుల పాఠశాలను జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు గురువారం సందర్శించారు. పాఠశాలలో రిజిస్ట్రర్‌ను పరిశీలించి భోజన వసతులను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి అంటువ్యా ధులు సోకకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. డార్మెటరీని పరిశీలించి పరిశుభ్రంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా దృష్టిసారించాలని పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి కొంతసేపు ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా సిబిఎస్ సిలబస్ పరీక్ష ఇటీవల నిర్వహించగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను జెడ్పీటిసి అభినందించారు. అంకంపాలెం గ్రామంలో కోండ్రు బుచ్చమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా గురువారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు నీరు విడుదల



వైరా,జులై27,(ప్రభాతవార్త): వైరా ఎమ్మెల్యే రాములునాయక్ గురువారం వైరా రిజర్వాయర్ ఆయకట్టు క్రింద పంటలు పండిస్తున్న రైతులకు నీరు విడుదల చేశారు. ఇరిగేషన్ ఈఈ బాబురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నీటి విడుదల అనంతరం ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేసి రైతులందరికీ సకాలంలో నీరు అందిస్తూ పంటలకు పెట్టుబడిగా రైతుబంధు అందించి పంట చేతికి వచ్చిన తర్వాత పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో గాని, పంటల కొనుగోలు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని, యావత్ భారతదేశంలోనే 24 గంటలు రైతులకు ఉచిత కరెంటు అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జిల్లా రైతు సంఘం నాయకులు బొంతు రాంబాబు, మచ్చా నర్సింహారావు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, చింతనిప్పు మురళి, తాతా రంగారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మచ్చా బుజ్జి, మోటపోతుల సురేష్, బానోతు సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# జలమయంగా వైరా నది



### -రిజర్వాయర్‌కు ప్రజలు పోకుండా పోలీస్ పికెట్-నీటమునిగిన పంటలు





వైరా,జులై27,(ప్రభాతవార్త): వైరా రిజర్వాయర్‌కు భారీగా వరదనీరు చేరడంతో గురువారం రిజర్వాయర్ అలుగులు జోరు నీటి ప్రవాహంతో ప్రవహిస్తున్నాయి. మరోపక్క రిజర్వాయర్ వదనద పర్యాటకులకు సందర్శనను పోలీసులు నిలిపివేశారు. రిజర్వాయర్ సమీపంలో పోలీసులు పికెట్ ఏర్పాటు చేసి అటువైపు ప్రజలను ఎవరిని పోనీకుండా నిలువుదల చేశారు. అదేవిధంగా ఖమ్మంలో మున్నేరు ఉధృతతో భారీ వాహనలను ఖమ్మం వైపు వెళ్లకుండా ఎస్సై మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో వైరా రింగు రోడ్డు వద్ద వాహనాలను దారి మళ్లించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రిజర్వాయర్ నుంచి నీరు ఉధృతంగా రావడంతో వైరా నది పొంగి పొర్లుతుంది. లక్ష్మీపురం, సిరిపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతికి వైరా నది ప్రక్కల వందలాది ఎకరాల పంటలు నీటమునిగాయి. మరల వర్షం కురిస్తే లోతట్టు ప్రాంతాలు మాత్రం పూర్తిగా జలమయమయ్యే ప్రమాదం ఉంది. రిజర్వాయర్ నీటిమట్టం ప్రస్తుతం 21.5గా నమోదైంది.

# ప్రశాంతంగా వైరా మున్సిపాలిటీ సమావేశం

### -పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధు-10 తీర్మానాలు తిరస్కరణ



వైరా,జులై27,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశం మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధు పాల్గొన్నారు. 46 తీర్మానాలు పెడితే 32 తీర్మానాలను ఆమోదించారు. నాలుగు తీర్మానాలను సవరణ చేసి ఆమోదించారు. 10 తీర్మానాలను తిరస్కరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎస్‌డిఎఫ్ నిధులు క్రింద మంజూరు చేసిన రూ.30కోట్లు నిధులు పనులకు మున్సిపాల్ పాలకవర్గం తీర్మానం తెలిపింది. వైరా రింగు రోడ్డు నుండి రిజర్వాయర్‌కి వెళ్లే దారి రహదారి వెడల్పు సంబంధించి పెట్టిన తీర్మానాన్ని ఎలాంటి ఆమోదం లేకుండా తిరస్కారం తెలపకుండా ప్రక్కన పెట్టడం పలు విమర్శలకు తావిస్తుంది. భవిష్యత్తులో రిజర్వాయర్‌కు వెళ్లే రోడ్డు 100 అడుగులు లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఇప్పటికే ప్రజలు పెద్ద ఎత్తున చర్చిస్తున్నారు.

# వైరాలో భారీగా నిలిచిన ట్రాఫిక్

### ట్రాఫిక్ క్లియర్ చేయించిన పోలీసులు





వైరా,జులై27,(ప్రభాతవార్త): వైరాలో గురువారం ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ఖమ్మం మున్నేరు వద్ద వరద ఉధృతి కొనసాగుతున్న నేపధ్యంలో భారీ వాహనాలను వైరా రింగు రోడ్డు వద్ద మళ్లింపు చర్యలను పోలీసులు చేపట్టారు. ఈ క్రమంలో వాహనదారులు రోడ్లపై ఎక్కడ బడితే అక్కడ ఆపడంతో గురువారం సాయంత్రం రోడ్లపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు రోడ్లపై ఆగిన వాహనాలను క్లియర్ చేసి ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. రోడ్లపై ట్రాఫిక్ నిలిచిన ప్రాంతాల వద్దకు వెళ్లిన వైరా ఏసిపి రెహమాన్,ట్రాఫిక్‌ను పరిశీలించి పోలీస్ సిబ్బందిని అప్రమత్తంగా చేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు.




## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన వైరా మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్



వైరా,జులై27,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌నగర్, ఇందిరమ్మ కాలనీ ప్రాంతాలు గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు రాజీవ్‌నగర్, ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ప్రజలు నీటి మునిగిన విషయం తెలుసుకున్న వైరా మున్సిపాల్ చైర్మన్ జైపాల్ గురువారం రాజీవ్‌నగర్, ఇందిరమ్మ కాలనీకి వెళ్లిన చైర్మన్ జైపాల్ ప్రజల సమస్యలు తెలుసుకొని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ ఎవరు అధైర్యపడకండి అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదం వెంకటేష్, పూర్ణ, దొంత నర్సింహారావు, సతీష్, కొమ్ము రవి, సైదులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమానికి మంచం, పరుపు వితరణ



వైరా,జులై27,(ప్రభాతవార్త): వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో జీఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు తల్లి వుంద్రు అమ్మాజి వర్ధంతి సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమం నందు గురువారం వృద్ధులకు రూ.10వేలు విలువ గల మంచం, పరుపు అందజేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు అందించారు. వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వృద్ధాప్యంలో ఉన్నవారికి చేయూత అందించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వుంద్రు శ్యామ్‌బాబు తన తల్లి వయసు గల వృద్ధులకు సహాయం చేయడం చాలా మంచి పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాల మహాలక్ష్మి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం



వైరా,జులై27,(ప్రభాతవార్త): ప్రకృతిలోని పర్యావరణాన్ని కాపాడటంతో ప్రతిఒక్కరూ కృషి చేయాలని వ్యర్ధ పదార్ధాలను ఎక్కడ బడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ సిబ్బందికి అందజేయాలని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, జిల్లా ఎఫ్‌డబ్ల్యూసి వైస్ కోఆర్డినేటర్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత అన్నారు. పిఎంసిసి గోలి అమరేందర్‌రెడ్డి వన్ మల్టిపుల్ వన్‌యాక్టివిటీ పిలుపు మేరకు స్థానిక సాయిబాబా గుడి రోడ్డు నందు లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ కొల్లా రాంబాబు, మున్సిపాల్ సిబ్బంది శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ బాధితులను ఆదుకోండి

## కిష్టారం కాలనీలో పర్యటించిన డా.మట్టా



సత్తుపల్లి, జూలై 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో బొగ్గు కోసం ఏర్పాటు చేస్తున్న బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్లు దెబ్బతిని

ఏ సమయంలో కూలిపోతాయోనని భయం గుప్పెట్లో కాలం వెళ్లదీస్తున్నామని కిష్టారం కాలనీ వాసులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు

డా. మట్టా దయానంద్, గ్రామ పెద్దలు ఐఎన్‌టియుసీ సింగరేణి కొత్తగూడెం కార్యదర్శి నరుకుళ్ళ అప్పారావులకు బాధితులు మొరపెట్టుకున్నారు. గత కొంత కాలం నుండి బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావం మూలంగా ఇళ్లు పై కప్పులు బీటలువారుతూ స్లాబ్‌ల పెచ్చులు రాలిపడుతున్నాయని, వారం రోజుల నుండి ఎడతెరపిలేని వర్షాల వల్ల ఇళ్లు వర్షానికి నాని ఈ సమయంలో కూలి మీదపడతాయోనని భయాందోళనలో ఉన్నప్పటికీ సింగరేణి అధికారులు మమ్ములను పట్టించుకోవడం లేదని గురువారం కిష్టారం కాలనీకి వచ్చిన డా. దయానంద్ మరియు నరుకుళ్ళ అప్పారావులకు బాధితులు వివరించారు. బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితుల యొక్క సమస్యలు విని సింగరేణి పీవోతో సమస్య వివరించగా, త్వరలో సింగరేణి జనరల్ మేనేజర్‌ను పిలిపించి మాట్లాడుతామని ఆయన దయానంద్‌కు తెలిపారు.బాధితుల సమస్యలు పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని రాష్ట్ర మరియు కేంద్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి తీసుకెళ్తానని డా. దయానంద్, అప్పారావులకు బాధితులకు తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్‌లు ఉన్నారు.


# చెరువులకు జల కళ .....ముమ్మరంగా వరి నాట్లు

## 29 వేల ఎకరాలలో వరి నాట్లు పూర్తి

సత్తుపల్లి, జూలై 27,ప్రభాతవార్త:

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం మూలంగా గత వారం రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న

వర్షాల ప్రభావం మూలంగా సత్తుపల్లి , వేంసూరు మండలాల్లోని చెరువులు పూర్తి స్థాయిలో నిండి పోయి జల కళను సంతరించుకున్నాయి. సత్తుపల్లి మండలంలోని



మధ్యదరా ప్రాజెక్టు అయిన బేతుపల్లి చెరువు సామర్థ్యాన్ని మించి 17 అడుగులు నీరు చేరి



చెరువు పూర్తి స్థాయిలో నిండి పోవడంతో ఈ చెరువు నుండ ఎన్టీఆర్ వరద కాలువ ద్వారా వేంసూరు మండలంలోని

48 చెరువులకు, సత్తుపల్లిలోని 6 చెరువులకు నీటిని అధికారులు విడుదల చేశారు. ఈ వర్షాల ప్రభావం మూలంగా సత్తుపల్లి , వేంసూరు మండలాల్లోని 29 వేల ఎకరాల్లో రైతులు ఈ సీజన్‌లో వారి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు శ్రీనివాసరావు, రాంమ్మోహన్‌రావులు పేర్కొంటున్నారు.వేంసూరు మండలంలోని 20 వేల ఎకరాల వరి సాగుకు గాను ఇప్పటి వరకు 14 వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేస్తున్నారు. వీరంతా చెరువులు, బోర్లు కింద వరి పంట సాగు చేశారని ఏఓ రాంమ్మోహన్‌రావు తెలిపారు. సత్తుపల్లి మండలంలో 26 వేల ఎకరాలకు గాను ఇప్పటి వరకు చెరువుల కింద,బోర్ల కింద 15 వేల ఎ కరాల వరకు వరినాట్లు వేశారని ఏవో శ్రీనివాస్ తెలిపారు. గత వారం రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం 300 మి.మీటర్లుగా నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. తుఫాన్ ప్రభావంగా వారం రోజుల పాటు జోరుగా కురిసిన వర్షాల వల్ల చెరువులు పూర్తి స్థాయిలో నిండటం వల్ల ఈ సీజన్ వరి సాగుకు



నీటికి కొదువ లేదని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయండి

## అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్



తల్లాడ, జూలై 27, ప్రభాతవార్త

రెడ్ జోన్ ప్రకటన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్ కోరారు. గురువారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న అధికారులతో ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి, సమస్య రాకుండా చూడాలని కోరారు. ప్రజలు కూడా అత్యవసరమైతేనే బయటకు రావాలని కోరారు. వాగు వద్ద చెత్త, చెదారం, కంప చెట్లు ఉన్నాయని, వాటిని వరదలు తగ్గిన అనంతరం ఉపాధి కూలీలతో తొలగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో వరద వలన ఏమైనా నష్టం జరిగిందా అని సిబ్బందిని ప్రశ్నించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాసరావు, బి. రవీంద్రారెడ్డి, శ్రీలత, ఆయేషా, సెక్రటరీలు సుధారాణి, సీహెచ్. కోటేశ్వరరావు, తిరుపతిరెడ్డి, ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం, ఎఎస్ఐ సాంబశివరావు పాల్గొన్నారు.

## రెవెన్యూ సిబ్బంది సంబరాలు



తల్లాడ, జులై 27, ప్రభాతవార్త

వీఆర్ఏలకు పదోన్నతులు,తహశీల్దార్ శ్రీలతకు సబ్ కలెక్టర్‌గా పదోన్నతి రావడంతో వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను శాలువాతో సన్మానించారు. ఎంతో చరిత్ర కలిగిన రెవెన్యూ వ్యవస్థలో వీఆర్వోలు, వీఆర్ఏల వ్యవస్థను నామరూపాల్లేకుండా రద్దు చేసిన నేపథ్యంలో అధికారులు పదోన్నతులు రావడంతో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. రెవెన్యూ శాఖలో దశాబ్దాల నుండి పనిచేసిన వీఆర్ఏలు, వీఆర్వోలకు ప్రభుత్వం ఒక కలం పోటుతో రద్దు చేయటంతో సహచర ఉద్యోగులు, పౌరులు ఆందోళన చెందుతుండగా ఉద్యోగులు కూడా పోరాడి సాధించుకున్న తెలంగాణలో తమ ఉద్యోగాలకు ధోకా ఉండదని భావించిన వారికి నిరాశే మిగిలింది. ఈ మేరకు వీఆర్ఏల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడు మీర్జా జాన్ షరీఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఏ. వనజ, గిర్దావర్ రాధిక, సుజాత, వీఆర్ఏల సంఘం నాయకులు పి. అంజాద్, కోట శ్రీను, రహీం పాల్గొన్నారు.




## పొంగి ప్రవహిస్తున్న అలుగుల వద్ద పోలీస్ పహారా



కల్లూరు, జులై 27, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలో పొంగి ప్రవహిస్తున్న చెరువులు, అలుగుల వద్ద రక్షణగా తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎస్సై రఘు, ఎంపిడిఓ రవికుమార్, మండల శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆయా శాఖల సిబ్బందిని పెట్టి అధికారులు పారుతున వాహనాల వద్ద రాకపోకలను ఆపివేశారు. కల్లూరులోని పెద్ద చెరువు వద్ద, తాళ్ళూరు వెంకటాపురం అలుగు వాగు వద్ద రాకపోకలను నిలిపివేశారు. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వరదల వలన నష్టాలు జరిగితే వెంటనే సమాచారాన్ని అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

## వర్షానికి కూలిన రెండు ఇళ్లు

### బాధితులకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లి, జూలై 27, ప్రభాతవార్త:

తుఫాను ప్రభావంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంగా మండలంలోని కిష్టారం , రామగోవిందాపురం గ్రామానికి చెందిన నిరుపేదలు నివాసమంటున్న గుడిసెలు నేలమట్టమయ్యాయి. నేల మట్టమైన పై గ్రామాలకు చెందిన గుడిసెలను తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నరేష్‌లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్లు నేలమట్టమైన



విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కొండూరు సుధాకర్, మాజీ సర్పంచ్ తోట మర్రి రమేష్,తోటమర్రి జవహర్‌లాల్, వసంతరావు, శ్రీను, సూర్యచంద్రరావులు, లక్ష్మణరావు,దొడ్డా అమ్ములు, రామగోవిందాపురంలోని బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కిష్టారం గ్రామంలోని హరిజన వాడ కాలనీలో తాళ్ల రాములు, జానకమ్మలు అనే వృద్ధులు నివాసముంటున్న ఇల్లు కూలిపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, ఐఎన్‌టియుసీ నాయకులు రావి నాగేశ్వరరావు, చెట్టుమాల ఈశ్వర్‌లు వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించిన బిజేపి నాయకులు

తల్లాడ, జులై 27, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడి రాజస్థాన్‌లోని శిఖర్ నుండి వర్చువల్‌గా దేశ వ్యాప్తంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించిన నేపథ్యంలో తల్లాడ మండలంలోని బాలపేట, అన్నారుగూడెంలో బిజేపి నాయకులు

# పాలేరు వాగు వరద దృష్ట్యా ప్రజలు అపప్రమత్తంగా ఉండాలి: కందాళ

### -పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, జూలై 27 ప్రభాతవార్త:*

పాలేరు వాగు వరద నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. పాలేరు వాగు వరద నీటి ముంపుకు గురైన సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామాలను గురువారం ఆయన

సందర్శించారు. పాలేరు వాగు వరద నీటి పరిస్థితిని ఆయన పరిశీలించారు. అలాగే, ఇటీవల నేలకొండపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన మేళ్ళచెరువు నాగరత్నం మృతిని పురస్కరించుకుని మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతురాలు మేళ్ళచెరువు నాగరత్నం చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు





అర్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పగిళ్ళ గణేష్ మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయంను ఆయన అందచేసారు. అంతేకాక, రాజేశ్వరపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఉన్న ధమ్మాలపాటి వీరేష్‌ను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, మండల పరిషత్ కోఆప్ష న్ మెంబర్ ఎండి వాజిద్, నేలకొండపలి ్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, తన్నీరు కృష్ణమూర్తి, కనగండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పాలేరు వాగులో సుర్దేపల్లి జిపి ట్రాక్టర్ గల్లంత్



*నేలకొండపల్లి, జూలై 27 ప్రభాతవార్త:*

సుర్దేపల్లి గ్రామం వద్ద గల పాలేరు వాగు వరద నీటితో ఉదృతంగా ప్రవహిస్తుండటంతో గ్రామస్తులు ఎవ్వరు వాగు చప్టా పై రాకపోకలు చేయడం కానీ, చేపలు పట్టేందుకు గానీ వెళ్ళకుండా గ్రామస్తులు అడ్డుగా పెట్టిన ఆగ్రామ పంచాయతీ ట్రాక్టర్ గల్లంతైన విషయం గురువారం వెలుగులోకి వచ్చింది. పాలేరు వాగులో వరద నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ట్రాక్టర్‌ను ప్రజల రాకపోకలను నియంత్రించేందుకు అడ్డుగా పెట్టారు. అయితే, ఈ ట్రాక్టర్ పాలేరు వాగు వరద నీటి ప్రవాహంలో కొట్టుకు పోయిందా లేక వేరెవ్వరయినా తీసుకుపోయారా అనే అనుమానాలు కొందరు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, స్దానిక ఎస్సై బొల్లగాని సతీష్ సుర్దేపల్లి వాగు వద్దకు వెళ్ళి పరిశీలించారు. ట్రాక్టర్ ఏమై ఉంటుందా అనే విషయమై నేలకొండపల్లి ఎస్సై బొల్లగాని సతీష్ గ్రామస్తులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు.

## చెరువు కట్ట ప్రమాదాన్ని తప్పించిన సర్పంచ్



*తిరుమలాయపాలెం, జూలై 27, ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించడంతో తెలంగాన ప్రభుత్వం సూచనల మేరకు గంట నిర్మల కృష్ణ ఇరిగేషన్ అదికారులకు సమాచారం ఇవ్వడంతో జై సంఘప్రియ వర్కింగ్ ఇన్సిపెక్టర్ కృష్ణ చెరువు వద్ద చేరుకొని చెరువు తూము గేటు వాలు వద్ద కొబ్బరికాయ కొట్టి నీటిని విడుదల చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ గంట నిర్మల కృష్ణ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం భారీ వర్షాల కారణంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి చెరువు మొదట ముత్తటి తొక్కుతుందని దీని అంతటి కారణం రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు మండలంలో రైతాంగానికి శుభ సూచికంగా కొక్కిరేణి చెరువు మత్తడి తొక్కడంతో పరిసరా ప్రాంతాల రైతులు ఆనంద వ్యక్తం తెలిపారు. ప్రతి రైతు రూ. వేలు ఖర్చుపెట్టి పంటలను సాగు చేయగా గత కొంతకాలం క్రితం వర్షాలు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులు మొదట వర్సాలు సమృద్ధిగా పడకపోవడంతో నిరాశ చెందిన రైతులు జూలై నెలలో అధిక వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. అదిక వర్షాలతో పంటలు సాగుచేసిన రైతన్నను ఆదుకోవాలని కాలనీ ఆమె డిమాండ్ చేశారు.

## పంటల నమోదు ప్రక్రియ పర్యవేక్షణ

*కామేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :*

కామేపల్లి రెవిన్యూ పరిధిలోని పంటలను ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్ రావు పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణాధికారులు



క్షేత్రస్ధాయిలో నమోదు చేస్తున్న పంటల వివరాలను గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వ్యవసాయ విస్తరణ అధికారుల తప్పనిరిగా పకడ్బందీగా క్షేత్రస్ధాయిలో సర్వే నెబర్ల వారీగా నీటి వనరుల వారీగా పంటల వివరాలను నమోదు చేయాలని, అదే విధంగా రైతుబీమా పథకానికి సంబందించి 18 జూన్ 2023నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి 18 నుండి 59సంవత్సరాల వయస్సు కలిగిన రైతులందరూ రైతుభీమా పథకం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం పత్తి తదితర పంటలను పరిశీలించి పత్తి పంటలో యూరియా 15కిలోలు, పోటాష్ 10కిలోలు ఎకరానికి వేసుకోవాలని, దపాలు వారీగా ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు పి వేదిత, షేక్ మున్నీ, రైతులు సురేష్, రవి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పొలాల్లో సెల్‌ఫోన్లు వాడొద్దు



*కామేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :*

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పొలాల్లో సెల్‌పోన్లు వాడొద్దని ఏవో బి తారాదేవి గురువారం కోరారు. కామేపల్లి మండలంలో క్షేత్రస్ధాయిలో రైతులు సాగు చేసిన పంటల పరిస్ధితులను పరిశీలించారు. సాగునీటి వనరులు పొన్నెకల్లు బుగ్గవాగుతో పాటు ఇతర చెరువులు, వాగులు, కుంటలను వ్యవసాయ శాఖ ఏఈవోలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె రైతులను పలు సలహాలు సూచనలు చేశారు. పిడుగుల భారిన పడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించిన ఐఎండి ఊరుములు వచ్చే సమయంలో కరెంట్ స్ధంబాలు, చెట్ల కింద నిలబడొద్దని, పొలాల్లో ఉన్నప్పుడు నేలపై కూర్చోవాలని, చెట్టు కిందకు వెళ్ళవద్దని కోరారు. ఇంటి ముందు కరెంట్ స్ధంబాలకు కరెంట్ ఎర్త్ అయ్యే అవకావం ఉంది. కాబట్టి పిల్లలు, పెద్దలు ఎవ్వరు కరెంట్ స్ధంబాలను పట్టుకోవద్దని, వచ్చే 48గంటలు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు ఎవ్వరు పొలాలకు వెళ్ళవదు, పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపారు. సెల్‌ఫక్షన్ రెడీయేషన్ వలన సెల్‌ఫోన్ ఉన్న వారి మీద పిడుగు పడే అవకాశం ఉందని, ఇంటి ముందు ఉన్న ఇనుప తీగల మీద తడి బట్టలు ఆరవేయ్యవద్దని అన్నారు. తడి చెతులతో కరెంట్ స్విచ్చులు ఆన్ చేయవద్దని, ఉరుములు, మెరుపులు వచ్చే రసమయంలో ఇంట్లో ఉన్నా సమయంలో కూడా సెల్‌పోన్స్ స్విచ్చ ఆప్ చేయాలని కోరారు. ప్రాణం చాలా విలువ అయినదని వచ్చే 48గంటలు రైతు సోదరులు అత్యవసరం అయిఏత తప్ప ఎవ్వరూ బయటకు రావద్దని వ్యవసాయ శాఖ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పి వేదిత, కే ప్రతిభ, బి జగదీశ్వర్, బి మహేష్, జే ఉష, షేక్ మున్ని, పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గవాగును అధికారులతో కలిసి సందర్శన

*కామేపల్లి, జూలై 28, ప్రభాతవార్త :*

పొంగిపోర్లుతున్న పొన్నెకల్లు, బుగ్గవాగును జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ అదికారులతో కలిసి గురువారం సందర్శించారు. 3జిల్లాలతో సంబంధం కలిగిన బుగ్గ వగు వంతెన ప్రతి ఏడాది వరదలతో మరింత బలహీన పడుతూ ఉందని అన్నారు. అన్ని శాఖల అధికార యంత్రాంగం ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను, బుగ్గ వాగుకు హై లెవెల్ బ్రిడ్జి అవసరాన్ని ప్రభుత్వానికి చేరేలా సత్వర నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. బ్రిడ్జి నిర్మాణం కోసం కలెక్టర్ నుండి స్దానిక ఎమ్మెల్యే ఎంపీ, మంత్రుల దృష్టికి బ్రిడ్డి సమస్యలను అనేక సార్లు తీసుకెళ్ళినా స్పందించడం లేదన్నారు. భారీ వర్షాలకు ప్రజలందరూ ఇండ్లలోనే ఉండి ప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కోట రవికుమార్, సీఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై కిరణ్‌కుమార్, ఎంపీడీవో కె విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవిఎస్, ఏవో బి తారాదేవి, ట్రాన్స్‌కో ఏఈఎస్ శ్రీనివాసులు, జెఈ వరప్రసాదరావు పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉండటంతో సిబ్బందిని అప్రమత్తం చేసిన సర్పంచ్





*తిరుమలాయపాలెం, జూలై 28, ప్రభాతవార్త :*

కరుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు, చెరువుల పొంగి పోర్లడంతో మేడిదపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని బావానమ్మ గుడి దగ్గర వాగు ఎగువన కురుస్తున్న వర్షాలకు సుబ్లేడ్ చెరువుపై వదర ఉధృతి పడడంతో చెరువు మత్తడి తొక్కటంతో మేడిదపల్లి సుబ్లేడ్ మధ్య ఉన్న భావనమ్మ గుడి వాగు కల్వర్టు పై నుండి వరద ఉదృతంగా ప్రవహించడంతో సర్పంచ్ బండ్ల విజయసురేష్ పంచాయితీ కార్యదర్శి సాలే ఉపేందర్ ప్రమాదం పొంచి ఉందని పై అధికారులకు తెలియజేసి సహాయక చర్యలు చేపట్టారు. గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌ను వాగు వద్ద అడ్డంగా పెట్టి వాహనదారులను వాగు దాటకుండా పర్యవేక్షించారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు వేరే మార్గం ద్వారా వారి గమ్య స్దానానికి ఏలాంటిఆటంకాలు లేకుండా సురక్షితంగా వారి ప్రాంతాలకు నివాసాలకు వెళ్ళారనివారు సూచించారు.





# కొత్తగూడెం - పెనుబల్లికి రాకపోకలు బంద్

**- బ్రిడ్జిపై నుంచి పొంగిపొర్లుతున్న గోధుమవాగు**

**- బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు**

**- గర్భిణీలను పెనుబల్లి నుంచి ట్రాక్టర్‌పై కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు**

**- కలెక్టర్ మేడం జర చూడండి**





**చుంచుపల్లి, జూలై 27 - ప్రభాతవార్త:**
మండలానికి 'పెద'గా... పట్టణానికి ఒక మూలలో... ఒక గ్రామ పంచాయతీ... అదే పెనుబల్లి పంచాయతీ... ఈ గ్రామంలో సుమారు 500 గడపలతో... 2 వేల మంది ప్రజలు నివసిస్తుంటారు. నిత్యం ప్రతీ చిన్న విషయానికి... ఆ గ్రామ ప్రజలు పట్టణానికి రావాల్సిందే... అంతా బాగానే ఉంది... అక్కడే అల్లుడు నోట్లో శని అన్నట్లుగా... ప్రతీ వర్షాకాలంలోనూ అక్కడి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే పెనుబల్లి నుంచి కొత్తగూడానికి వచ్చే మార్గంలో గోధుమవాగు ఉండటంతో ఆ రోడ్డు మార్గంలో బ్రిడ్జి ఉండటంతో వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు నానా ఇబ్బందుల పాలవుతున్నారు. ఇందుకు కారణం బ్రిడ్జిపై నుంచి గోధుమవాగు పొంగడంతో అటు ప్రజలకు రాకపోకలు అంతరాయం ఏర్పడుతోంది. ప్రతీ సంవత్సరం మాదిరిగానే వర్షాకాలంలో ఇక్కడి ప్రజలు నానా యాతనకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనికి కారణమే లోబిట్స్ మార్గం గుండా గోధుమవాగు ఉదృతంగా ప్రవహించడం... ఇది ఈ గ్రామ పంచాయతీ ప్రజలు పడుతున్న ఇక్కట్లు... కలెక్టర్ మేడం జర ఇటు చూడండి... గత ఐదారు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలోని గోధుమవాగు ఉదృతంగా ప్రవహించి పెనుబల్లి కొత్తగూడెం మార్గం మధ్యలో ఉన్న చప్టాపై నుంచి వరద నీరు ఉదృతంగా ప్రవహించడంతో పంచాయతీ ప్రజలకు కొత్తగూడెంలో రాకపోకలు బంద్ అయ్యాయి. ప్రతీ వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ఇది గ్రహించిన అధికారులు వెంటనే అప్రమత్తమై పోలీసుల సాయంతో బారికేడ్లను ఏర్పాటు చేసి అటు ఇటు ఎవరు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిత్యం కొత్తగూడానికి ప్రజలు కూలీలకు, పాలు, కూరగాయలు అమ్ముకొని వెళ్లే వాళ్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అలానే అక్కడి ప్రజలు ఏదైనా ప్రమాదం జరిగినా వారిని హుటాహుటిన పట్టణానికి తీసుకెళ్లలంటే నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే తరహాలో బుధవారం నుంచి ఇబ్బంది పడుతున్న ఓ గర్భిణీ గురువారం నాడు కొంత ఉధృతి తగ్గడంతో ట్రాక్టర్‌లో ఆమెను కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. ఇలాంటి సమస్యలు ప్రతీ వర్షాకాలం మా గ్రామ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్నారని, అలా ఎదుర్కోకుండా కొత్తగూడెం - పెనుబల్లి మార్గంలో ఉన్న లో బ్రిడ్జి గోధుమవాగును తీసివేసి కొత్త హైవే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## వనమాకు హైకోర్టులో మళ్లీ చుక్కెదురు

**కొత్తగూడెం, జూలై 27 - ప్రభాతవార్త:**
వనమా వెంకటేశ్వరరావుకు హైకోర్టులో మళ్లీ చుక్కెదురైంది. వనమా ఎన్నిక చెల్లదన్న తీర్పును నిలిపివేసేందుకు హైకోర్టు నిరాకరిస్తూ ఇందుకు సంబంధించిన మధ్యంతర పిటీషన్‌ను కొట్టివేసింది. కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు ఎన్నికను రద్దు చేస్తూ ఈ నెల 25వ తేదీన హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీంకోర్టుకు వెళ్ళడం కోసం తీర్పును తాత్కాలికంగా వనమా వెంకటేశ్వరరావు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.

## ఆనందం కోసం వాగులు, వంకలు, నదుల వద్దకు వెళ్లవద్దు

**- ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి**



**కొత్తగూడెం క్రైం, జూలై 27 - ప్రభాతవార్త:**
భారీ వర్షాల కారణంగా ఉదృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని, జిల్లాలో ప్రస్తుత పరిస్థితిని పరిశీలించడానికి వచ్చిన మల్టీ జోన్1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఐపీఎస్ ముందుగా ఎస్పీ వినీత్‌తో కలిసి కిన్నెరసాని డ్యాం వద్దకు వెళ్లి అక్కడ వరద ఉదృతిని పరిశీలించారు. డ్యాంకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్యాంలు, వాగులు, నదుల వద్దకు సరదాగా వరద ఉదృతిని చూసేందుకు వచ్చి ప్రమాదాల బారిన పడొద్దని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని, కొన్ని చోట్ల రహదారులపై వరదనీరు చేరి దాటడానికి వీలు లేకుండా ప్రమాదకరంగా మారాయని, జిల్లా పోలీస్ యంత్రాంగం ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అనంతరం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. అధికారులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వినీత్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, సీఐ వినయ్‌కుమార్, ఎస్సైలు నరేష్, రాము, రాఘవయ్య ఉన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మణుగూరు మండలంలో పర్యటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 27 ః**
లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం మండలంలోని రామానుజవరం, కొండాయిగూడెం, మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం, కమలాపురం, చినరావిగూడెం, చినరావిగూడెం ఎస్టీకాలనీలో ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించి లోతట్టు ప్రాంతాలతో పాటు గోదావరి వరద ముంపు ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పొంగిపొర్లుతు న్నాయని, గోదావరి వరద ఉదృతి పెరుగుతుందని, పరిసర గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పునరావాస కేంద్రాలకు తరలిరావాలన్నారు. లోతట్టు ప్రజ లు అవసరమైతే తప్ప బయటికి రావద్దని, ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి వచ్చినా తమదృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, స్పెషల్ ఆఫీసర్ మనోహర్, తహశీల్దార్ కె.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, సీఐ ముత్యం రమేష్, ఎస్సై బి.రాజేష్



కుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర రావు, రైతు సమన్వయసమితి అధ్యక్షులు ఆర్.వెం కట్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, కత్తి రాము, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, నూకారపు రమేష్, ముద్దంగుల కృష్ణ, గణేష్, ఆవుల నర్సింహారావు, కుర్రం శ్రీను పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనంతో వ్యాపారి గల్లంతు

**ఇల్లెందు రూరల్, జూలై 27 - ప్రభాతవార్త:**
ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ నెహ్రూనగర్ గ్రామానికి చెందిన వల్లాల ముకుందం అనే వ్యాపారవేత్త తన వ్యాపార నిమిత్తం బయ్యారంలోని బార్‌షాపు చిన్న బడ్డీకొట్టు పెట్టుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. అదే క్రమంలో తన పని ముగించుకొని స్వగ్రామమైన నెహ్రూనగర్‌కు తిరిగి వచ్చే క్రమంలో నామాలుపాడు వద్ద వాగు దాటుతూ ఉండగా ప్రమాదశాత్తు వాగులో పడి కొట్టుకొని పోవడం జరిగింది. ద్విచక్రవాహనాన్ని వదిలివేసి తను రెండు గంటల సమయంలో తర్వాత వాగు నుంచి ప్రాణాలతో బయటకు రావడం జరిగింది. ఈ సమయంలో చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు చూసి ఎంతో భయాం దోళనకు గురయ్యారు. కానీ ఆ వ్యక్తి రెండు గంటల సమయంలో కిలో మీటర్ దూరంలో బయటకు రావడం జరిగింది. తన బైక్‌ను వదలడం వల్లనే తన ప్రాణాలు తనకు దక్కాయని ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఒడ్డుగూడెం సర్పంచ్ చాట్ల భాగ్యమ్మ ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందవద్దని, ఉదృతంగా ప్రవహించే వాగులు దాటవద్దని అన్నారు. పంచాయతీ సెక్రటరీ మల్లేష్, గట్టు రమేష్, మల్లేశం ఉన్నారు.

## మున్నేరు వంతెనపై రాకపోకలు నిషేధం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
కాల్వఒడ్డు మున్నేరు వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జలమయమయ్యే ప్రాంతాలలోని ప్రజలను పునరావాస కేంద్రానికి తరలిస్తున్నారు. ఎగువన నుండి నీటి ఉధృతిని ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండటంతో ప్రమాదాల భారీన పడకుండా మున్నేరు వంతెనపై రాకపోకలను నిషేధించి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఏలాంటి ఆటంకాల కలగకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. మున్నేరు పరిసరాలలో నీట మునిగిన ఇండ్ల నుండి ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించారు.

## పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**-పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఖమ్మం మున్నేరు వద్ద వరద ఉధృతి ప్రమాదస్థాయిలో ప్రవ హిస్తూ పరిసర ప్రాంతాలలోని ఇండ్ల లోకి వరద నీరు చేరుకుంటున్నప్పటికీ బయటకు రాకుండా జలమయమైన ఇండ్లలోనే నివాసం ఉంటున్న వారిని గుర్తించి తెప్ప పడవ, స్పీడ్ బోట్ వినియోగించి మున్నేరు పరిసరాలలో నీట మునిగిన ఇండ్ల నుండి ప్రజలను పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్, అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్త పునరావాస కేంద్రానికి తరిస్తున్నారు. ఈ సంధ్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండేలా, పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ, నిరంతర పర్యవేక్షణ ఉండాని ఆదేశించారు.



## వరద ఉధృతి ఇంకా తగ్గలేదు

**- వర్షం లేదని ఎవరు బయటికి రావొద్దు**

**- జిల్లాలో ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు**

**- నాగారం వద్ద కిన్నెరసాని బ్రిడ్జిని పరిశీలించిన ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, జూలై 27 - ప్రభాతవార్త:**



గత రెండు, మూడు రోజుల నుంచి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు అన్ని ఉదృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు వర్షం లేదని ఎవరూ ఇంటి నుంచి బయటికి రావొద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. గురువారం జిల్లాలోని పాల్వంచ మండలం నాగారం వద్ద కిన్నెరసాని వాగు ఉదృతిని, బ్రిడ్జిని పరిశీలించారు. జిల్లాలో 33 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని, వర్షం లేదని ప్రజలు ఎవరూ బయటికి రావొద్దని అన్నారు. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ఇంకా వరద ఉదృతి తగ్గలేదని, ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని అన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే 100కి డయల్ చేసి తక్షణ సాయం పొందాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.